SOME PAGES IN THE ORIGINAL CONTAIN FLAWS AND OTHER DEFECTS WHICH APPEAR ON THE FILM

వీరవెంకటజోగయ్యశాస్త్రి, అప్పల

లలితచంద్రహాసనాటకము

కాకినాడ, 1925

Record no. 379

Vīraveṅkaṭajōgayyaśāstri, Appala

Lalitacandrahāsanāṭakamu

Kākināḍa, 1925

Record no. 379

Bibliographic Record Target

వీరవెంకటజోగయ్యశాస్త్రి, అప్పల.
లలితచంద్రహాసనాటకము / ఇది అప్పల వీరవెంకటజోగయ్యశాస్త్రిగారిచే రచియింపఁబడినది.- 1. కూర్పు.- కాకినాడ : ది ఆల్బర్టు పవర్ ప్రింటింగు వర్క్సు, 1925.
(4), 4, 81, 4 p. ;20 cm.
Record no. 379

Vīraveṅkaṭajōgayyaśāstri, Appala.
Lalitacandrahāsanāṭakamu / idi Appala Vīraveṅkaṭajōgayyaśāstrigāricē raciyimpam̐baḍinadi.- 1. kūrpu.- Kākināḍa : Di Ālbarṭu Pavar Prinṭiṅgu Varks, 1925.
(4), 4, 81, 4 p. ;20 cm.
Record no. 379

శ్రీవిఘ్నమస్తు.

శ్రీ

లలితచంద్రహాసనాటకము.

ఇది

అప్పల వీరవెంకట జోగయ్యశాస్త్రిగారిచే

రచియింపఁబడి.

మొదటికూర్పు 1000,

ది ఆల్బర్టుపవర్ ప్రింటింగువర్క్సువారిచే

ముద్రించి ప్రకటింపఁబడియె.

1925.

 [వెల 0—12—0.

పీఠిక.

శ్రీయుత సోదర సోదరీ మణులారా!

ఈనాటక కర్తయగు అప్పలవీరవేంకట జోగయ్యా శాస్త్రిని సుమారు మూఁడువత్సరములనుండి బాగుగా నెఱుంగుదును. ఈతఁడు మూఁడవఫారము మాసామర్లకోట సాంఘికోన్నత పాఠశాల యందే చదివినాఁడు. ఈతనికి బాల్యమునుండియుఁ దెలుగుభాషయం దాసక్తిమెండు! "కవితావనితాచైవ స్వయమేవాగతావరం" అను నార్యోక్తిననుసరించి యీతఁడు తెలుఁగుబాసయందలి యుద్గ్రంథ పఠన మొనరింపకపోయినను సహజమైన కవితాధార యీతని కలవడినది. ఈతఁడిప్పుడు షోడశవర్ష దేశీయుఁడు ఇదివఱలో నీతఁడప్పుడప్పుడు కొన్నిపద్యములువ్రాసి చూపుచుండెడివాఁడు. అవి సరసము గను భావపూరితములుగను నుండెడివి. ఇట్లుండఁగానే నేదైననొక నాటకము వ్రాయుమని ప్రేరేపించియుంటిని. అట్లేయాతఁడు దీనిని రచించెను. ఈనాటకము నేనామూలాగ్రము చదివియుంటిని ఇందు బౌత్రపోషణము, రసానుకూలమగుశయ్య, పదసౌష్ఠవము మొదలైనవి బాగుగానలరింపఁబడినవి. పద్యములు సందర్భానుసారముగాఁ జూపింపఁబడినవి. ఇదియే యాతనికిఁ బ్రథమప్రయత్నమైనను, సర్వ విధముల శ్లాఘాపాత్రముగా నున్నది. ఇందుఁ గొన్నిదోషలేశము లుండవచ్చును అవిచంద్రునియందుఁ గళంకమువలె సీతని గ్రంథకర్తృత్వమునకుఁ గళంకము నాపాదింపఁ జాలవని నాయభిప్రాయము. ప్రకృతకాలమున బయలుదేఱునాటకములు, నవలలు వ్రాయువా రందఱీ రచననుబోలిననాగరక ప్రపంచమునకు మిగుల నానందదాయకముగా నుండునని తలంచువాఁడను పండితులు గుణలేశము లఁగని యానందింతురుగాక యని యింతటితో విరమించు చున్నాఁడను.

సామర్లకోట
3—12—24.

ఇటు బుధజనవిధేయుఁడు
గానుగపాటి సుబ్బారాయశాస్త్రి
సంస్కృత పండితుఁడు.

Andhra Brethern,

The author of this drama one Mr. Appala Veeravenkata Jogayya Sastri, whom I never knew before, brought this book to me for being printed. He said that he was not in a position to bear the charges. Out of curiosity, I glanced over its pages and found some real merit in it though the poet is a mere youth I accordingly took the copy-right, printed and published the book with a view to give encouragement to him by way of making his name known as a poet. I have therefore priced the book very low so that the sales may cover my cost of printing and advertising. I earnestly hope that the public would give encouragement to such attempts. The book is worth reading and by perusing this all young men will, I hope, make similar attempts to improve our mother tongue.

V. S. Padmanabharaju B. A. & D. O.
Proprietor
Albert Power Printing Works.
Cocanada.
15-3-25.

విజ్ఞప్తి.

ఆర్యులారా! ఆంధ్రభాషాభిమానులారా!

నేను కడుబాల్యదశనుండియు నాంధ్రభాషామ తల్లికేదైన నొక నాటకభూషణము నర్పింపఁగుతూహలపడు చుండెడివాఁడను. ఈనాఁటికి పెద్దలయనుగ్రహమున నాకోర్కె సఫలమైనది. నాకు సంస్కృతాంధ్రముల యందెక్కువ పరిచయములేకపోయినను మాతృభాషాసేవాతత్పరత్వమే యీనాటకమును వ్రాయించినది. దీనియందనేక దోషములుండిన నుండవచ్చును. వానినన్నిఁటిని మన్నించి గుణలేశముల గ్రహించి చదువరు లానందింతురుగాక యని ప్రార్థించుచున్నాను. ఈనాటకమును వ్రాయుటలో ప్రోత్సాహముఁ జూపించిన నామిత్రరత్నములకును పీఠికను వ్రాసియిచ్చిన బ్రహ్మశ్రీ గానుగపాటి సుబ్బారాయశాస్త్రిగారికిని, తమ ముద్రాక్షరశాలయందు ముద్రింపించి దీని నాంధ్రలోకమునఁ బ్రచురపరచిన మహారాజశ్రీ వల్లూరి శ్రీపద్మనాభరాజుగారికిని ననేక కృతజ్ఞతాభివందనము లర్పించుచున్నాను.

శారదావిలాస్
వెదురుపాక,
ది. 4-12-24

ఇట్లు
విబుధజన విధేయుఁడు
అప్పలవీర వెంకట జోగయ్యశాస్త్రి

శ్రీ

యిందు వచ్చు ముఖ్యపాత్రలు.

పురుషులు.

1 కుళిందుడు=చందనావతిరాజు (చంద్రహాసు పెంచుకొన్నవాఁడు

2 దుష్టబుద్ధి=కుంతల దేశపుమంత్రి.

3 మదనుఁడు=దుష్టబుద్ధి కుమారుఁడు.

4 చంద్రహాసుఁడు=కథానాయకుఁడు.

5 బాలకుఁడు=బాల్యమునందలి చంద్రహాసుఁడు.

6 కాలవుండు=దుష్టబుద్ధి స్నేహితుఁడు.

7 విదూషకుఁడు=దుష్టబుద్ధి కులబ్రాహ్మణుడు.

8 పండితుఁడు.

9 మానవవర్మ=కుళిందుని మంత్రి.

10 సైనికుఁడు=ధాత్రిని బెదిరించినవాఁడు.

11 [illegible]కుఁడు.
12 గుణకుఁడు. } తలవరులు.

[సందర్భానుసారముగా కొందఱు బ్రాహ్మణులు, పరిచారులువత్తురు.]

స్త్రీలు.

1 విషయ=కథానాయకి=దుష్టబుద్ధి కుమార్తె.

2 మేధావి=కుళిందుని భార్య.

3 కపుల=విషయ చెలికత్తె.

4 ధాత్రి=[illegible] రాజ్యపతనానంతరము పసికూనయగు చంద్రహాసుని శత్రులనుండి తప్పించి పెంచినది.

శ్రీరస్తు.

శుభమస్తు. అవిఘ్నమస్తు.

శ్రీ లలిత చంద్రహాసనాటకము.

నాంది.

శ్రీ భూనీళలు గొల్వ నారదుఁడు గీర్తింపంగ నంతఃపురీ
శోభం జెందెడు వేళ, భక్తవరదా! శుద్ధాత్మ! చి
ద్రూప! నాయాభీలంబు దొలంపవే, యనుమహో
ద్యన్నాదమాలించి మత్తేభేంద్రుం బ్రోవనే
గుహరి మీ కిష్టార్థియై వెల్గుతన్!

(సూత్రధారుఁడు ప్రవేశించి పుష్పాంజలి విడచి, సభఁగలియఁజూచి)

సూత్ర:—(తనలో) ఆహా! ఈనాటికి నాకోర్కె సఫలమగునని తోఁచుచున్నది. పండితాఖండలమండితంబగు యీనాటకభవనమును వీక్షించినతోడనే నామనమమందానంద తరంగము నూయెలలూగుచున్నది. భవిష్యత్[illegible] ప్రేక్షకము సకు నాప్రేయసి యింకను రాలేదు. (తెరవంక జూచి) ఏమే!

మాయలమారీ! నటీ! ఇంకను నీచీర సింగారింపుగాలేదా,
ఇట్లయిన బాగుగనే మాటదక్కును.

నటి:—ఆఁ! వచ్చుచున్నాను (అని ప్రవేశించి) ఏమి యింతతొందర. మీకు భార్యనగుటఁగాఁబోలు మాయలమారి యని పిలుచుచున్నారు. పిన్నపెద్దలందఱిలో నిట్లనిన బాగుగనుండునా?

సూత్రి:—ఓసి వెఱ్ఱిదానా?

గీ. పుత్రుఁ డింతంతవాఁ డని • పొగడరాదు
భార్యసద్గుణముల బయల్ • పరుపరాదు
పదుగురకుముందు తనమేలుఁ • బలుకరాదు
ఎదుటివారల దోషంబు • లెన్నరాదు.

అన్న నీతివాక్యముల వినవే! అదియుంగాక నీగళమునందాళిఁ గట్టినట్టి జట్టినైన నాకామాత్రము స్వతంత్రముండఁగూడదా! (అని నవ్వుచున్నాడు.)

నటి:—బాగుగనేయున్నది. (అని నవ్వి) ఆమాటకేమిలెండు. నన్నింత తొందరగఁ బిల్చిన హేతువేమియో తెలిపితిరికాదు.

సూత్రి:—చెప్పవలయునా!

చ. సరసులు నీతికోవిదులు • సద్గుణసాంద్ర యశోవిభూషణుల్
వరకవిశేఖరుల్ విమల • పండితతార్కికగాయకాగ్రణుల్
కరమనురక్తిఁగూడిరిక • గంజదళేక్షణ వీరినెట్లు? నే
ర్పరితన మేర్పడంగ నిట • రంజిలఁజేయఁగనౌనొ తెల్పవే!

నటి:—అందుకొఱకా? తెల్పుటకేమున్నది. నవరస పూరితంబగు నాటకంబాడి (అని యాలోచనసభినయించుచున్నది.)

సూత్రి:—ఆ! బాగుగఁ జెప్పితివి కాని- యాలోచించుచుంటివేమి!

నటి:—అట్టి నాటకంబెద్ది గలదోయని.

సూత్రి:—మొన్న నీకుఁ జదివి వినిపించితినిగదా!

నటి:—అది యేనాటకము?

సూత్రి:—చంద్రహాస.

నటి:—దానిని రచించిన కవియెవరు?

సూత్రి:—దానిఁదెల్పిన నీవానాటకము నాదుట కీయకొనవేమో!

నటి:—అట్లనెదరేల?

సూత్రి:—ఆకవి యనామకుఁడు బాలుఁడు. ఆతండు గ్రంథరచన కిది యే ప్రథమయత్నముగాఁ బూనుకొనుటచే నంతరసవంతముగ నుండదేమోయని—

నటి:—నామకులగు కవులనాటకముల నాడి రంజింపఁజేయుటకన్న యనామకుల యసారములగు నాటకములనాడి సభాసదులను సంతసింపఁ జేయుటయే మన ప్రజ్ఞ. అందులకు సందేహింపక లెండు-మఱచితిని నామమును దెల్పితిరికాదు.

సూత్రి:—నామమునే కాదు వంశమును కూడ దెల్పెదను.

సీ. శ్రీవత్ససాన్వయ • క్షీరవారాశికి
జాబిల్లియైవెల్లు • జనుఁడెవండు?
వేంకటేశ్వరనామ • విప్రాగ్రణికిఁ బాత్రుఁ
డనఘుండు గుణధాముఁ • డయ్యెనెవఁడు?
శ్రీవేంకటేశ్వర • శ్రితజనమందారు,
పుత్రుఁడై జన్మించు • పుణ్యుఁడెవఁడు?
హరిపదాంబుజచింత • నామృతాస్వాద సం
ధానుఁడై విలసిల్లు • ధన్యుఁడెవఁడు?

గీ. వాఁడె పండితాశ్రితలబ్ధ • పటిమఁగల్గి
వ్రాసె దీనినిఁ చక్కఁగా • పడఁతి యాతఁడు

పదియునారేండ్ల ప్రాయంపు • బాలకుండు
వీర వేంకటజోగార్యు • వెలయువాఁడు!

నటి:—అట్లనా ? అయిన బాలకవి యన్నమాట—

సూత్ర:—కాక లేమ్ము. వేళయతిక్రమించుచున్నది. నాటకమునకుఁ దగిన పాత్రల ధరింప నియమింతము.

నటి:—సరే (అని లోనికిఁ బోవును.)

(తెరలో).

లలిత చంద్రహాస

ప్రథమాంకము.

రంగము:- అడవి

ధాత్రి పిల్లవానితో నడవిలోఁ గూర్చుండియుండును.]

ధాత్రి:—(తనలో) ఆహా! దైవమీ కేరళ రాజపుత్రునెడ నెట్టి కఠినత వహించెను! ఇతనిఁ జూచినతోడనే నాగుండె నీరగుచున్నది. ఏమిచేయుదాన నుదుటి వ్రాఁతను దప్పింపనెవ్వరివశము? తండ్రి! మహారాజతనూభవుండవయ్యు తలిదండ్రులఁ బాసి దిక్కుమాలిన పక్షివై యిట్లీ ఘోరవనాళులఁబడి సంచరింపవలసివచ్చెనా? ఇదియే నీకుద్యానవనమా! హా!

సీ. మదవతీ సదమల • మృదుహస్తములనుండి
ముద్దులెన్నియొ బల్కు • ముద్దుమేను,
చెలియల కుచకుంభ • సీమలదుగ్ధముల్
గ్రోలుచు నాడెడి • బాలుమేను,
బింబాధరల చంద్ర • బింబాస్యములెగాని
యన్యకాంతులఁ జూడ • నట్టిమేను,
తతహంస తూలికా • తల్పంబులందున
పవ్వళింపఁగ బాధఁ • బడెడిమేను,
గీ. కటకటా! ముట్టులోర్చునా • కట్టికిన్నెల

నాటలాడంగ (అనిడింభకుఁ జూచి) నవ్వెద • వేటికహహా
పగిహాసించుచునుంటివే • పాపవిధిని
పిక్కముద్దిమ్ము చెక్కిలి • నొక్కనిమ్ము!

ఈతనితో నేనెట్టులీయిక్కట్టులనెట్టి గట్టెక్కుదాన? హాకాల మా! ఎంతలో కేరళరాజ్యలక్ష్మి నన్యభూకాంతునిపాలుచేసితివి? హా! రాజ్యలక్ష్మి! నీకెట్టిదుర్గతిపట్టె? సుధార్మికునివంటి సుధార్మికునిఁ గాలదన్నియన్యమహీపాలుపాలఁబడ నీమనసెట్టులొప్పె? ఓరీ! లోహితాక్షా! ఎంత ఘోరము నొనరించితివిరా! నీశిరము వేయి వ్రక్కలుగానూ!

సీ. అన్యరాజ్యంబుల • నవిగృతిమంబున
బాధించిగైకొన్న • పాపఫలము,
అవనీసురులనెల్ల • నాగఁ ద్రోచిధనంబుఁ
గైకొని వేధింపఁ • గలుగుఫలము,
అబలాసమూహంబు • లని లెక్కసేయక
చెఱఁబట్ట నెంచిన • చెడుగుఫలము,
పసిపాపలను నీదు • పాణికి బలిపెట్ట
యోచించినట్టియా • యోగఫలము,

గీ. ఇన్ని ఫలములు నీయందె • యిదిమిడి యుంటఁ
గాలుఁ డిన్నటికైనను, • గారు చిచ్చు
సరణిఁ బడఁద్రోసి కాల్చు నీ • యంగములను
లోకములు 'మేలు' 'బాగ' న • లోహితాక్ష!

మహేశుఁడునిన్ను మూఁడు కన్నుల నాదరించినప్పుడుగదా ప్రజలు నిర్భీతి నరపుల కరములిడి నిద్రించుట. సుధార్మికుని వంశమున నీపసికూనయొక్కఁడును మిగిలియుండెననియా

నీవిచారము? ఈపసిపాపయే యెన్నటికైనను నీశిరమునుఁ గేరళరాజ్యలక్ష్మికిఁ గానుకగానర్పించు వాఁడు. - దైవమా! చెఱనుండి తప్పించుకొని యీవలఁబడితిమనునంతోషము లేశమాత్రమును లేదు. క్రూరులైనగూఢచారులు మాకై వెదకుచున్నట్లుఁ దెలియుచున్నది. ఎటుపోవుటకును దారికాన్పింపకున్నది.

(కొంచెము చీఁకటిపడును.)

ఏమిది? (తలయెత్తి చూచి) ఆకసమంతయు ఘనఘనావృతమై భయంకరరూపమును దాల్చియున్నదే!

గీ. ఉగ్రజీమూత సంతతు • లుదయమయ్యె
తిమిరసంకుల మగుచుండె • దిశలు, తరులు
ఘోరజంఝూనిలంబుచేఁ • గూలఁ జొచ్చె
మృగయుతారణ్యమున నింక • మెలఁగుటెట్లొ?

వర్షమువచ్చెడి తీరుననున్నది. ఇంకనుఁ గుంతలనగరమింకెంత దూరముండునో! ఏమిగతి!- హా! ఈయుఱుములకును మెఱుపులకును నడలి బాలుఁడేడ్చునేమోకదా! (ఆలించి) ఏమి? గుఱ్ఱపు డెక్కల చప్పుడు వినవచ్చుచున్నదే! ఇంకనేమి విపత్తు రానైయున్నదో! (అటు చూచి) యమభటునివోలు లోహితాక్షుని సైనికుఁడొకఁడు వచ్చుచున్నాఁడు. హా! దైవమా! ఇఁకనెద్ది తెరవు? ఏమిచేయుదాన? ఈపసికూననెక్కట దాఁచుదాన? (అనిపిల్లవాని నోడిలోనుంచుకొని) అదిగో గుఱ్ఱము నాచెంతవిడచి వచ్చుచున్నవాఁడు. (అని దుఃఖించుచు చెట్టుమాటునకుఁ బోవుచున్నది.)

(సైనికుఁడు ప్రవేశించును.)

సైని:—(తనలో) లోహితాక్షు మహారాజు నాజ్ఞచేఁ గేరళయువరాజు కొఱకు దేశమందెల్లెడలను వెదకితిని. ఎచటనుబాది జాడయే కానరాదయ్యెను.- వారీసరికెచ్చటనో మృతినొందియేయుందురు. లేనిచో, నెందైనఁగానఁబడరా? నెలలోని గ్రుడ్డుమొదలు మూఁడు వత్సరముల శిశువులకును స్త్రీపుంలింగ వివక్షత లేక పరిశీలించినాఁడ. దైవకటాక్షమున ద్వారకనైనా, నాయిల్లు బంగారుమయమైపోవును. లేదా, పీనుఁగులపెంటయగును.

ధాత్రి:—(చెట్టుచాటుననుండి నెమ్మదిగా) మొదటిదిగాకున్నను రెండవది సిద్ధము.

సైని:—(ఆలించి) ఇక్కడ నెక్కడనో స్త్రీస్వరము వినవచ్చుచున్నది మేఘములు సూర్యరశ్మినపహరించుటచే నాకేమియు సరిగ గోచరించుటలేదు. (పరిశీలించి) ఆచెట్లక్రిందనేదియో గాన్పించుచున్నది. (దగ్గరకుఁబోయి) ఎవరువారు?

ధాత్రి:—(భయముతో) నేనొక బాటసారిని.

సైని:—ఎచటికిఁ బోవుచున్నావు?

ధాత్రి:—(తనలో) కుంతలమునకుఁ బోవుచుంటిననిన వీఁడేమిసేయునో? (ప్రకాశముగా) కేరళమునకు-

సైని:—రాజమార్గము వీడి యడవింబడితివేమి?

ధాత్రి:—నిజము-దారితప్పితిని-నాకుఁ దెరువెద్ది!

సైని:—ఇట్లు (అని చూపును.)

ధాత్రి:—(తనలో) సరియే! దారికివచ్చుచున్నాఁడు. (ప్రకాశముగా) ఇపుడెచటికిని బోలేను. ఈ రాత్రికి మఱలకుంతలమునకుఁ [illegible]బొదను.

సైని:—కుంతలమున కీదారిఁ బోయిన చాలదగ్గర. (అని చూపును)

ధాత్రి:—(తనలో) కుంతలమునకు దారి యీతని వలనఁ దెలిసికొనఁగలిగితినిగదా! ఇఁక నచ్చటకుఁబోయి యీపసికూననుఁ గాపాడుచుఁ బొట్టఁ బోసికొనఁగలను. (పైకి) అవు నీదారి నేనెఱిఁగినదియె

(తెరలో చప్పుడు)

అమ్మయ్యో! (అని యొడిలోని బాలుని గట్టిగా పట్టుకొనును.)

సైని:—(పరిశీలించి) నీయొడిలోనిదేమి?

ధాత్రి:—(తనలో) కట్టా! ఎంతటి చిక్కు తటస్థించినది? ఈపిశ మీబాలునిఁ జూచియానవాలుఁ బట్టడుకదా? కానున్నదికామానదు. (పైకి) ఒడిలోనిదినాకూతురు.

సైని:—నీకూతురా? ఏదినన్నుఁ జూడనిమ్ము!

ధాత్రి:—(ధైర్యముతో) నేనట్లు చేయుదానను గాను.

సైని:—ఏమి? నేనెవ్వఁడనను కొనుచున్నావో, లోహితాక్షు మహారాజుసైనికుఁడ కేరళయువరాజు కోటలో నుండి పరారియైపోయినాఁడు. కావున నాకాతఁడేమోయని యనుమానముతోచుచున్నది. నీవుచూపింపకున్నను బలిమిని నేఁజూడఁగలను.

ధాత్రి:—ఏమి? కేరళయువరాజా! నాయొడిలోని కట్లువచ్చున

సైని:—నాకనుమానముగా నున్నది. చూచితీరవలయును.

ధాత్రి:—(జాలినభినయించి) నాయనా! ఇదిభూతభేతాళపిశాచయ్యంబుల కాటపట్టైన మహారణ్యము. గాలివడిగ వీచుచున్నది. ఆకసమున మేఘములు ఘోరముగ గర్జించుచున్నవి ఈపాపమూఁడు నెలల గ్రుడ్డు పైకితీసినఁ జాలకష్టము. నాయందు దయయుంచి నుఱలిపొమ్ము.

సైని:—అట్లుకాదు.

ధాత్రి:—(మెడలోని యమూల్యాభరణముఁ దీసి) నన్ను వేధింపక దీనిం గొనిపొమ్ము.

సైని:—(సంతోషముతో నందుకొని) అవును. గాలి! బైటికి తీయవద్దు పొమ్ము.

ధాత్రి:—(చెట్ల సందులనుండి తప్పించుకొని పోవును.)

సైని:—(తనలో) ఈమె యొడిలోనున్న శిశువు తప్పక కేరళ యువరాజు కాఁగలఁడు. పేద గాలిట్టి యమూల్యాభరణములనిచ్చి తన శిశువుఁ దప్పించుకొనఁగలుగునా! ఏననేమి! ఇది యిరువది వేలకుఁ దక్కువయుండదు. దీనినమ్మిన నా ఋణములన్నియుఁ దీరును మహారాజు మాత్రమింత కంటె మెక్కువ యిచ్చునా?

సీ. మొదట జూదగాండ్రు • మొఱఁదీర్పఁగ వారి
పదివేల హాస్యముల్ • బాఱబోతు
దసనాత నాయాలి • తన్న సుంపగఁదాని
నగలకై యిచ్చెద • నాల్గువేలు
కల్లు పాకకుఁబోవఁ • కనరకుండఁగ వాని
మూఁడ్వేల రూప్యాల • మూఁటనిత్తుఁ
గన్నతీకముఁ గన్న • కాంతామణికిని నిత్తు
నాలసింపక మూఁడు • వేలనింక

తే. వేశ్య మాతకు లంచఁబు • వెనుకఁబడియె
నేను చేసినవాఁడ నిం • కాము నన్ను
గుమ్మమునఁ జూచి రౌద్రింబుఁ • గ్రిమ్మరించుఁ
గట కటా! పాడుదైవంబ! • కరుణలేదె?

(అని నిష్క్రమించును) (తెరవ్రాలును)

బంతి నగరమునందలి యుద్యానవనము:—రంగము.

[దుష్టబుద్ధియను విదూషకుఁడు నొకపండితుఁడు గూర్చుండి యుందురు]

దుష్ట:—(తనలో) చాలకాలమునుండి కుంతలుఁడు రాజ్యభారమంతయు నాపైనుంచి, పురుషసంతతిఁ బడయుటకై వ్రతములనాచరించుచున్నాఁడు. ఆతనికి పురుష సంతతి కలుగదని నాకొండొక విద్వాంసులు దెల్పియుండిరి. ఆతనికుమార్తెయగు చంపక, సౌందర్యవతి గుణవతి ఆమెను నాకుమారుఁడగు మదనున కిచ్చినచో రాజునకాతఁడు చేదోడువాదోడుగానుండి, పుత్రునికైవలె మసలుకొనుచుండునుగదా! పిదప తన రాజ్యభారమంతయు నా తండే వహించును. (ఆలోచించి) నాకంతటి భాగ్యమా? అందరాని పండ్లు కాశించుట కాని వేఱొండుగాదు. (అని నిట్టూర్చి) చూచెదఁగాక!

పండి:—అమాత్యశేఖరు లాలోచనానిమగ్నులైనటులఁ దోఁచెడిని?

దుష్ట:—ఆహా! జగత్కర్తయగు నీశ్వరుని సృష్టియనిర్వచనీయముగదా.

పండి:—సందేహమేల?

సీ. పండిత పామరుల్ • పరమ భక్తుండను
ప్రహ్లాదుఁ డఁ దండ్రి • పరమవైరి
సకల లోకంబుల • సత్కీర్తి సందిన
ధ్రువునెడ పిన తల్లి • దురితవైరి
[illegible]జునై ప్రజా • రాగంబు వడసిన
శ్రీరాముఁడెడ కైక • చెనఁటివైరి
సద్గుణ శత్రుంతు • నిష్ఠా గరిష్ఠుఁడౌ
ధర్మజునెడ వైరి • ధరకురుపతి

ల సూనములందున • సంచరించు
[illegible]మ్మకుఁ జంపకొంబది • తుచ్ఛశత్రు
విటులె లోకముకంతకు • నిష్ఠుఁడైన

జనన కొక్కఁడు శత్రుండు • సంభవించు!

విదూ:—సములయందుఁ గూడనిట్టి శత్రుత్వము సహజము.

గీ. అందగత్తెకు నరయంగ • నందకత్తె
బలముగల వానికన్నఁగ • బలియుఁడొకఁడు
భిక్షుకుని కెంచిచూడంగ • భిక్షుకుండు
శత్రులగు చుందురి సములౌట • సద్గుణాఢ్య!

దుష్ట:—మేలు! మీయుభయుల వాక్యములును సమంజసములుగా నున్నవి. విదూషకులు తమనామమునకుఁ దగినట్లు సెలవిచ్చినారు. తరువాత

విదూ:—తరువాత కేమున్నది. భగవంతుఁడు ప్రపంచమును సృష్టించుటలో కొన్ని లోపములున్నవని నాయుద్దేశ్యము.

గీ. ధనము గల్గెనేని • ధర్మంబుఁ జేయఁడు
ధర్మపరుని చేత • ధనముసున్న
సత్యవంతుఁడైన • సాహసంబదిలొక్క
యొక్క ధైర్యశాలి • లోకమున

పండి:—ఇంతియే కాదు.

ఉ. ఎన్నిహ్రదంబులన్ మునిఁగి • యెన్నివ్రతంబులఁ జేసినన్ సుసం
పన్నుఁడు పుత్రసంతతికిఁ • బాల్గొనఁ జాలఁడు కాని బీదకుం
గొన్నఁగలేని బిడ్డలిక • నేగతి వీరలఁ బెంతునంచు దా
నెన్నతనొందుచుండనిది • కేవలలోపముఁ గాదె సృష్టికిన్।

దుష్ట:—సత్యము! ప్రకృతియట్లే యున్నది. అరిభయంకరుడగు మనకుంతల రాజ్యాధిమార్తకును నిట్టిలోపము మే[redacted] దైవప్రేరితములకు మానవమాత్రులేమి చేయఁగల[redacted] కేను? అట్లుచూడుఁడు వసంతము వర్ణనీయము ప్రకృతిసం

వనీయము.

ఉ॥ పాదములందుఁ బుట్టిపిద • పర్ బ్రియమారఁగఁ గౌఁగిలించియున్।
మోదము మీఱ నెమ్మదిగ • మోహనరూపమునంది పాణులన్।
మీఁదుగఁ జాచి శీర్షమును • మెల్లఁగ ముద్దిడిలోఁగొనెన్ దగన్
బాదపరాజముల్ లతలు • పాదుఁ జేయుచుఁ జిత్రమక్కటా!

పండి:—అవునందుఁ దప్పేమున్నది. ప్రపంచక స్వభావమును తేట పఱుచు చున్నది. సాధారణముగ మానవజాతికుపకృతియొ నర్చిన వారికపకృతి యొనర్చుట స్వభావమైయున్నదా గదా?

గీ. తినదు వారికిఁ దనకును • మునువసిష్ఠు
డతులితంబుగ విందుఁ • జేయంగఁ గుడిచి
కామధేనువుఁ జూచి • యా గాధిపుత్రుఁ
డెంతయు హరింప • మనమున నెంచలేదె?

విదూ:—అదియునుంగాదు

గీ. ఆది వామన రూపున • నవతరించి
బలిని యాచించి తపమ్ముకై • యిలనుఁగోరి
యల్లనల్లన యాకసం • బవని రెండు
పాదములనింపి మూఁడవ • పాదమతని
శిరమునందుంచి ద్రొక్కఁడే • కరుణలేక
శ్రీధరుండింకనిట్లుఁ జేయ రెవరు?

దుష్ట:— అవును. మానవస్వభావము లట్లేయుండును. మానవుఁడననేల భగవంతుఁడే యిట్టియన్యాయమున కొడఁబడినయప్పుడు ల వృక్షము నణఁగఁద్రొక్కుట యందాశ్చర్యమేమి?

తెర లో

ఉ. బాలికలార రండిటకుఁ • బ్రస్తుతమాటలడస్సినా మా

బాలరసాల పక్వఫల • భక్షణఁ జేసియు శాంతినొంది యీ
పూలవనంబుఁ గ్రుమ్మరుచు • మోదముగాఁ గికిఁ జాలుక్రీడ లీ
వేళకు పశ్చిమాద్రిపయి • వేసటడిందఁగఁ బోయెభానుఁడున్.

దుష్ట:—(ఆలించి) ఎవ్వఁడా డింభకరత్నము?

పండి:—ఆహా! ఆస్వరమెంత మృదుమధుర రసపూరితమైయున్నది.

విదూ:—అదిగో! ఆబాలుఁడిటకే వచ్చుచున్నాఁడు.

బాలు:—(ప్రవేశింపఁబోయి భయముచే వెనుకకుఁ బోవును.)

విదూ:—బాలకా! ఇటురమ్ము మంత్రిశేఖరుల యాజ్ఞయైనది.

బాలు:—(వినయముతోఁ బ్రవేశించి నిలిచియుండును.)

దుష్ట:—కుఱ్ఱా నీపేరేమి?

బాలు:—(మౌనముతో నూరకుండును.)

దుష్ట:—పోనిమ్ము నీవెవ్వరి కుమారుఁడవు?

బాలు:—(శిరమువాల్చి యాలోచించి) నాకుఁ దెలియదు.

పండి:—(తనలో)పాపము! తలిదండ్రుల నెఱుఁగనని నుడువుచున్నాఁడు వారు గతించిరి కాఁబోలు కట్టా!

దుష్ట:—మఱి నిన్నెవరు పెంచుచున్నారు?

బాలు:—మాయమ్మయగు ధాత్రి.

దుష్ట:—నీవు ధాత్రికుమారుఁడవా?

బాలు:—కాదు. నేనామె నమ్మయని పిలతును.

దుష్ట:—సరి. పొమ్ము. ఇంకెన్నఁడును నిటు రాకుము.

బాలు:—(నిష్క్రమించును.)

పండి:—ఆహా! ఎంత యదృష్టవంతుఁడు!

ఉ. ఆకసుదోయి సోయగము • నాముఖరాజగభీరభావమ
శ్రీకరకంఠ సౌష్ఠవము • చిత్తవిమోహన భాషణంబు, లి

లోకమునంత నొక్కత్రుటి • లోఁ జయింపఁగఁజాలు, వర్ణనీ
యాకృతి పండితాళి, కిల • నాఁ డలవంపులు సుందరాళికిన్

దుష్ట:—(విసువుతో) పండితకవులయం దతిశయోక్తిమెండు. నిజముగ నాబాలుఁడంత సుందరాకారుఁడా?

పండి:—ఒక్క సుందరాకారుఁడేకాదు. సద్గుణసముద్రుఁడు.

x ఆ. పాటుఁబోటుఁగల్గి • ప్రబలు నీజలనిధి
కలుగదించుకేని • నిలుకడెలమిఁ
బోటుఁగల్గుఁగాని • పాటుండదెన్నడు
బాలుసుగుణనిధికి • వసుధలోన!x

దుష్ట:—(చిఱునవ్వునవ్వి) అంత సుగుణరత్నాకరుఁడా?

పండి:—సుగుణరత్నాకరుఁడేకాదు. సద్గుణసంపన్నుఁడు.(అరిగజకం
x ఠీరవము. వేయిఁ బలుకనేటికి) —

చ.* ఇలపయిసుందరాకృతికి • నీశ్వరభక్తికి బాహుశక్తికిన్
నిలయముతానయై రిపుల • నీచమదాంధుల, దుర్వినీతులన్
బలిఁగొని రాజసింహుఁడని • బ్రస్తుతిఁజేయఁగ భూజనాళితా
నెలమి సుఖాసనుండగుచు • నేలును సత్యముకుంతలక్షితిన్+

దుష్ట:—(కోపముతో తనలో) ఏమి? కుంతలరాజ్యలక్ష్మినా? సకల భువనమోహనాకార సజీవస్వర్ణ విగ్రహంబును, దుర్వార వీరారి శిరః ఖండన ఖేలనాసక్తుండును, సర్వసామ్రాజ్యమణిమయ హేమసింహాసనారూఢసమర్థుండునగు మత్సుతుండు మదనుఁడుండ, తిరిత్రిండియుఁ గట్టగుడ్డయు లేక యీడిగిలంబడు ననాథడింభకుఁడా!- కుంతలరాజ్యరమణీ భవిష్యద్భర్త! (పండితుని వైపుతిరిగి ప్రకాశముగా)

ఉ. దిక్కొకయింతలేకఁ గడు • దీనత నన్యుల పంచఁజేరియుఁ
జొక్కకఁగాలముఁ గడుపు • చుండెడి బాలుని రాజ్యలక్ష్మి, తా
నెక్కరణిన్ వరించునిఁక • నే క్రియ వీఁడు ధరాధినాథుఁడౌ
నక్కట! మీదువాక్యముల • యందిసుమంతయు సత్యమున్నదే!

పండి:—మంత్రిశేఖరా! కోపము సంహరింపుఁడు. నేను మిమ్మవమానించుట కన్నమాటలుగా భావింపకుఁడు. పరిశీలింపకయే నానోటికి వచ్చిన తీరునఁ బల్కితిననుకొంటిరా? వినుఁడు.— వాఁడెన్నటికిని నీచవంశసంజాతుఁడు కానేరఁడు వానిముఖమునందు రాజ్యలక్ష్మి విరాజిల్లుచున్నది- వక్షమున విజయలక్ష్మి తాండవమాడుచున్నది! వీఁపున భోగచిహ్నములున్నవి. హస్తముల ధాత్రీరేఖలున్నవి- ఇట్టి బాలుఁడూరక పోవునే!— (ఆలోచించి) ఎన్నివిధముల యోజించి చూచినను తప్పక యీతఁడు తానున్న దేశమును పాలించునని తోఁచుచున్నది.

దుష్ట:—(తలపంకించి) జ్యోతిషమనిన నాకేమాత్రమును నమ్మకములేదు. ఏవియో బూటకములఁ బల్కువారలేగాని యున్నదున్నటులఁ జెప్పఁగలుగువారలేరి?

పండి:—పోనిండు. తినఁబోవుచు రుచులనడుగ నేటికి? (పైకిఁజూచి) భానుఁడపరాంబురాశి కరిగినాఁడు. సాంధ్యకృత్యములకాలస్యమైనది. పోయివచ్చెద. నాకు సెలవు దయచేయుఁడు.

విదూ:—మంత్రివరా! నాకును సెలవొసంగుము. పోయి మఱల దర్శనమునకు వచ్చెదను.

దుష్ట:—మంచిది.

(ఇరువురును నిష్క్రమింతురు.)

(తనలో) ఔరా! ఎంతటి ఘోరవార్త నాకర్ణరంధ్రముల

దూఱెను. మొదటినుండియు నింతవఱకుఁ జేసిన యాలోచనమంతయును మంటఁగలుపవలసినదేనా!- నా యాశాలత తునియలుగావలసినదేనా? నాభుజసామర్థ్యము బూడిదఁబోసిన పన్నీరు కావలసినదేనా!- చిత్రము!- వంశహీనుఁడగు నొక యనాథబాలకుఁడా!- కుంతలసింహాసనము నధిష్ఠించుటా? ఈ దుష్టబుద్ధి బొందిలో జీవుఁడున్నంతకాలమట్లు జరుగనేరదు.- ఇదిగో! శత్రురక్తపానాసక్తమగు ఖడ్గరాజము. (అనికత్తి నిదూసి)

చ. ధరరిపుకోటిమస్తక వి • దారణనిష్ఠుర ఖడ్గమీక్రియన్
గరమునఁదాల్చి నిల్వనిఁక • గానఁగవత్తురె య[illegible]ర రాట్
సురగరుడోరగుల్ పటుగుఁ • జూపక సంగరరంగమందు, పా
మరుఁడగు బాలుఁడెంత, తృణ • మాత్రములో దివికంపకుందునే!

(కొంచెము సేపూరకుండి) నా మనము వెనుకకును ముందుకును నూయెలలూఁగుచున్నది. కుంతల మహాసామ్రాజ్యనిర్వాహణమందుఁ బూజ్యతనొంది, యగ్రామాత్యపదవియందుండి, నీతికోవిదుఁడనని పేరువహించిన నేనీ ఘోరకార్యమునఁ జేయ సమకట్టుట ప్రజలకయిష్టమగునేమో!- అట్లుగాదు. రాజ్యలక్ష్మి నన్యుల హస్తములంబడకుండఁ గాపాడుట మంత్రిధర్మమే కదా? శిశుహంతకుఁడని ప్రజలు నన్ను నిందింపరుగదా!- ఏలయీ వెఱ్ఱి యీపనిని గోప్యముగ నిర్వహింపకూడదా? అదియే మంచియుపాయము. శిశుసర్పమటంచు జాలిఁదలంచిన పిదప కాటువేయక మానదు.

లయోచనన్ సలుప • నించుక యేనియు లేదు లాభ మిం
ట్టులనైన వీనివధి • యింపక పోయినఁ గల్గు హానిన్

దిట్టినట్టుఁగాక ప్రజ • దీనుఁడటంచు దలంప, నెవ్వరిఁ
గుట్టకయున్న వృశ్చికముఁ • గుమ్మరి పుర్వనియూరకుందురే:

కావున వీనినెట్లులైనను మట్టిపెట్టుటయే ప్రథావకర్తవ్యము
(కొంచెమాలోచించి) కట్టా! ఆనిర్భాగ్యుఁడన్య కుమారుండు
గాక నాయింట జన్మించిన నీయిడుములుండకపోవునుగదా! నే
నుస్వయముగ నాతని కుంతలసింహాసనము నధిష్టింపఁజేసియుం
దునుగదా—ఐనను ప్రపంచమున ధర్మము, అధర్మము, ఇ
హము, పరము గలవుకదా!-ధర్మము పరలోకసౌఖ్యదాయక
ము. అధర్మమిహలోకానుగుణ్యము. నాకిప్పు డిహమా పరమా
కావలసినది?- ఇహమున నఖండలక్ష్మితో సంతోషసాగర
ము నీదులాడుచునే యుంటినిగదా?- ఈవైభవమెందువలనఁ
గల్గినది?- క్రితజన్మముననే నొనరించిన మంచివలనగదా?-
ఇప్పు డీఘోరము నాచరించిన, పరలోకసౌఖ్యము సున్న.
ఇహలోకముననింద.

చ. కడచెను పెద్దకాలమతి • గౌరవమబ్బెను రాజ్యకంబువే
మడుఁగులు ఖ్యాతిగల్గె శిశు • మారణ కృత్యముఁ జేయనిప్పు డీ
పుడమిని వీనికన్న నధ • ముండొవఁడందురు గాదెనన్ను, ఛీ!
చెడుఁగుతలంప! పొమ్మికను• చిత్తమ! శాంతివహించియుండుమా!

(కొంచెమాగి) అదియునుగాక, బిచ్చమెత్తుకొని జీవించు
నొక యనాథబాలకుఁడేడ? మహాసామ్రాజ్యమును బాలిం
చుటేడ?- కల్ల—(ప్రక్కకుఁజూచి) అదిగో! నామిత్రుఁడ
కాలవుఁడిటకు వచ్చుచున్నాఁడు. (ప్రకాశముగా) ...
మా! రమ్ము ఇటు గూర్చుండుము.

కాల:—(ప్రవేశించి) ఈదినమున నేలొకొ మిత్రుని ముఖము...

ము ముకుళీభావము సూచించుచున్నది. పదిరెట్లా వింతయుండి
తీరును.

దుష్ట:—వింతకేమున్నది! కుంతలరాజ్యలక్ష్మి కంత్యదశయారంభ
మైనది. మన ప్రయత్నములింక నిరర్థకములు.

కాల:—అదియేమి!

దుష్ట:—ధాత్రియను దాడి పెంచుచున్న బాలకుంజూచి నామెదుట
వానిని స్తుతించి, ముందీతఁడు కుంతలమునకు భవిష్యత్పతియ
గునని సుశర్మయను పండితుఁడు వచించె. అది యెంతవఱ
కు నిజమాయనని యోజించుచున్నాను.

కాల:—ఆబాలకు నప్పుడే యంత మొనరింపవైతివా?

దుష్ట:—మిత్రమా! అట్లుకాలేదు. సమయాసమయములు కలవు
గదా?

కాల:—ముందుమాత్రము—

దుష్ట:—నాచేతులింక వానిపైకిఁ బోఁజాలవు.

కాల:—అదియేమి?

దుష్ట:—కాలవా!

గీ. అతని ముద్దుమోము • నాతనిపల్కులు
నతనిగుణగణంబు • లరయనాడు
మనము వానిఁజంపఁ • జననీయకుండె మి
త్రా! యికేమిచేతు • నయ్యవాని!

అదియుఁగాక, యిహపరములు, మంచిచెడ్డలు, ధర్మాధర్మము
లు, సమయాసమయములుఁ గలవుకదా!

కాల:—ఆశ్చర్య మాశ్చర్యము!

ఉ. ర్గ్రబుద్ధిమంతుఁడవు • ప్రేమను శత్రునిజంపకఁడఁగా
ముద్దులు బుత్తిడిమించిన మేకటంచు, నీ
దెచ్చుకొని • యూవలచిరతిలనేల, దీపముల్
ముద్దిడుకొన్న మీసలును • మూఁడియుగాలవె మంత్రిసత్తమా!

దుష్ట:—సుకర్రిమా! నీయెదుట సత్యమును దాపనేల! నే నావిషయమును గూర్చియే యోచించుచున్నాను. కాని, నిందకు మాత్రము వెనుదీయుచుంటిః.

కాల:—ఓంకయా? అధార్మికునకు నిందకాని ధర్మమార్గానువర్తికి నిందయేల?

దుష్ట:—(కొంచుక యోచించి) మంచిది. భవిష్యత్కార్య నిర్వాహమునకు నీవే తగినవాఁడవు.

కాల:—దానికింతయేల?- సాధారణముగ మనమదనునితో వాఁడాటలాడుచుండుకదా! ఈనాఁటికి వానిని మదనుని మందిరమున శయనింప నియమింపుము. తరువాతవిషయమై నే నాలోచించెద.

దుష్ట:—మంచిది. లెమ్ము చీఁకటియగుచున్నది.

(ఇరువురును నిష్క్రమింతురు.)

[రంగము:—మదనుని శయనాగృహము బాలుఁడును, మదనుఁడును నిద్రించుచుండఁగాఁగాలవుఁడు ప్రవేశించును.]

కాల:—(తనలో) ఈబాలకుఁడు గాఢ నిద్రం దవిలియున్నాఁడు. ఇదియే నాకార్య నిర్వాహకమునకుఁ దగిన తరుణము (ఇటునటుఁ జూచి) ఎవ్వరును వచ్చుచుండుటలేదు. రాహు ద వీని నీక్షణ మరణ్యమునకుఁ గొంపోవలయును. (ప్రక చి సంజ్ఞచేయును.)

(రాహుకుఁడు గుణకుఁడుఁ ప్రవేశింతురు.)

కాల:—ఓయీ! రాహుకా! నేను చెప్పిన మాటలన్నియు జ్ఞప్తియందున్నవా?- రూపమును బాగుగగుర్తించితిరా?

రాహు:—నాకింతగాఁ జెప్పవలయునా? నాకిదియే క్రొత్తయనుకొంటిరా?

కాల:—ఎంతమాత్రమును పసిబాలుఁడట్టంచు జాలిఁ గలంపరాదు సుమా! (ఇందేమాత్రము లోటుగల్గినను మీ మీ ప్రాణములపై నాశ వదలుకొనవలసినదే!

గుణ:—అందులో నేమాత్రము లోటుంచువారముకాము కాని మాబహుమానము మాట?

కాల:—దానికై మీరాలోచించుచుంటిరా?- మొకటఁ జెప్పితినిఁ గాదా?-

గుణ:—ఎంతయని?

కాల:—వేరియొకపదివేలును.—

రాహు:—సరి, కాని వానిఁదీసుకొని పోవుటెట్లు?

కాల:—ఓహో! క్రొత్తసందేహములు పొడగట్టుచున్నవే! మంచముతోఁడ నని చెప్పియుండలేదా?

గుణ:—మంచి

(తలవరులిద్దఱు చేరి రెండు కోళ్లను బట్టుకొందురు.)

(తెరవాలును.)

[రంగము:— కాఱడవి]

తలవరులు మంచమును మోసికొనివత్తురు.

గుణ:—రాహుకా! మనమింక నెంతదూరము వీని నీడ్చుకొనిపోవ

ట? నాకుఁ జేతులకు రక్తముదిగి చాలబాధగానున్నది.

కాపు:—ఆఁ! ఇదియే మంచిచోటు. మంచమును దింపుము.

(మంచము క్రిందనుంచెదరు.)

గుణ:—సూర్యోదయమగుచున్నది. అబ్బ! ఎంతదూరమునడచితిమి

రాహు:—అవు ఎటు లేదన్నను యిరువది క్రోశములు వచ్చినారము.

గుణ:—ఓరి యన్నా! నాశక్తి నాకానుపించుచున్న సెలయేటివద్ద మ ఱచివచ్చితిని. కానిదేవలె రమ్ము—(కాలుంజూచి) వీఁడింక ను నిశ్శంకముగ నిద్రించుచునే యున్నవాఁడు. వీఁడు లేచు నంతలో వచ్చెదముగాక. వీఁడెందు పోఁగలఁడు?

రాహు:—ఓరియన్నా! వీఁడు మనవీటనున్న ఖాత్రిఁగొడుకువలెను న్నాఁడు. పాపము, వీఁడు చేసిన దోషమేమో!

గుణ:—నిజము. అటులనే యున్నాఁడు. రమ్ము మన కాలవ్యయమగుచు న్నది. వీఁడు లేవకుండ రావలెను.

(ఇద్దఱును నిష్క్రమింతురు.)

కాల:—(లేచి, చూచి, ఆశ్చర్యముతో) ఆహా! ఇదియేమియింత? ఉన్మ త్త జాతులన్నియు నిటకెట్లువచ్చినవి?- ధనికుల శయ్యాగృహం బులు నిట్టి లతలవిలాసార్థముగ నాటుదురాయేమి?- ఏఁడి నా మిత్రుఁడు మదనుఁడు గానుపింపఁడేల? అతని శయ్యయుఁగా నుపించుటలేదేల?- (తటులనంతయుఁ జేరిపాఱ చూచి) నే ను నిద్రించునప్పటి కీగృహమున నివన్నియు లేవుగదా?- యిపుడెట్లు వచ్చినవి?- ఇది మంత్రిపత్త్రముని గృహము కాన బలఁ బోఁజెడిని- సేవికుడిట కెట్టువచ్చితిని?- నన్నిటకు [illegible] కొని తెచ్చినవారెవ్వరు?- ఆశ్చర్య మాశ్చర్యము—ఒక [illegible] కలఁ గాంచుచుంటినా?- లేదు. లేదు.

చ. కలయని మోసపోయితిని • కాదకటాయిది యేమివింతయో,
కలఁగుచునుండె నామనముఁ • గానఁగరాదిట మిత్రుశయ్యయున్
నిలయముఁగాదు, వృక్షములు • నింగిని ముట్టుచునుండె, శారికల్
కలకలసందడుల్ సలుప • గానఁగనయ్యెడు భానుబింబమున్.

ఇదియొక విపినాంతరమని తోఁచుచున్నది. నన్నిట కెవ్వరోం దులకుఁ దోడ్కొని వచ్చితిరోగదా! *(ఆలోచించి) ఆఁ! జ్ఞప్తి కి వచ్చినది. నిన్నటిదినమున మదనుని నన్ను నాటలకై వన ములకుఁ బంపెదనని కాలవుఁడు వాగ్దానముఁజేసె. ఇపుడట్లు చేసియుండును—అయినచో నాచెలికాఁడేఁడి? (నలువంకలఁ జూచి) ఎవ్వరునుఁ గానుపింపకున్నారేల?

చ. మదనుఁడు గానరాఁడు నను • మధ్యవనంబున డించియేగెనో,
మృదుపికనాదముల్ వినుచు • మేలములాడఁగ నన్ను నీదరిన్
బొదలనుడాగినాఁడో యెటుఁ • బోయికనుంగొనువాడ నాతనిన్
బెదరుచునుండె నామనముఁ • బిల్చినఁ బల్కఁడు వారులేరుగా!

* ఏమి?- ఈవింత? ఇది నిజమేనా? లేక కలలోని కలయా?- ఇది నాశరీరమేనా?- (అని మొడలు తడుముకొనుచు)—అవు ను- చోరులెవ్వరైన నన్నిటకుఁ దోడ్కొని వచ్చిరేమో! న న్నేల తేవలెను?- కట్టా! ఎట్టియిక్కట్టులకు లోనైతిని? దైవ ము నామీఁద నెంతక్రూరత వహించెను? (ఇటు నటుఁ జూ చి) అదిగో! ఎవ్వరో యిద్దఱు ఖడ్గపాణులగుచు నిటకేతెంచు చున్నారు. వారికేమైన నీసంగతి తెలియునేమో యడిగి చూ చెదఁగాక।- ఓ వీరశిఖామణులారా! మీరెవ్వరు?

రాహు.
గుణ. } (ప్రవేశించి) మేము దుష్టబుద్ధిగారి సేవకులము.

బాలు:—ఇట కెందుకువచ్చితిరి ?—నేను రాత్రి మంత్రిభవనమునఁ బండుకొని యుండఁగా, శయ్యతో సహితము నన్నిట కెవ్వరో తీసుకొని వచ్చిరి. ఆసంగతి మీ కేమైనఁ దెలియునా ?

గుణ:—మేమే నిన్నరాత్రి యంతయు నిన్ను రెక్కలు ముక్కలగు నట్లిక్కడకు నీడ్చుకొని వచ్చినది.

రాహు:—వీఁడింకను పరధ్యానముగనే యున్నాఁడు. మనము వచ్చిన పనిని శీఘ్రముగ వెల్లడింపుము. ప్రొద్దెక్కుచున్నది.

బాల:—(భయముతో) అయ్యలారా !

గీ. రాత్రియంతయు ననుమోసి • రాయిడిఁ బడి
దయ్యములకాటపట్టైన • నియ్యడవికి
నేలఁదెచ్చితిరయ్య మీ • కేమిగల్గె
నిటులఁజేయంగ మీ కెవ్వఁ • రిచ్చె నాజ్ఞ

రాహు:—రహస్యము దాఁపనేల ? కాలవుఁడుగారు నిన్నీయడవికిఁ దీసుకొనివచ్చి శిరమును ఖండించి రమ్మనియెను. దుష్టబుద్ధిగారి యాజ్ఞ కూడ నైనది. మాకు ప్రొద్దెక్కుచున్నది. త్వరితముగ నిష్టదేవతాప్రార్థనమును గావించుకొని చచ్చుటకు సిద్ధుఁడవై యుండుము.

బాల:—(కన్నీరుఁగార్చుచు) అయ్యో ! దుష్టబుద్ధియే యీ యాజ్ఞ నిచ్చెనా ? కాలవునకు నేఁజేసిన యపకృతియేమి ? హా ! దైవమా ! నాకట్టివిపత్తు సంఘటింపఁజేసితివి ? హా ! ధాత్రీ ! నీ కున్న యోర్పి ధాత్రికిఁ గూడ లేదు. నా యీ యకాలమృత్యువును కన్నులఁగాంచకుండ దివి కేగితివి. ధన్యురాలవు.

సీ॥ జననీజనకు లప్పు • డని యందు మృతినొంద
బిడ్డకైవడినన్నుఁ • బెంచినావు

పరరాజునసుఁబట్టి • చెఱయందుఁ బెట్టింపఁ
దప్పింపఁ గీడులఁ • దవిలినావు
దాస్యవృత్తినిఁజేసి • ద్రవ్యంబుఁ గడియించి
మర్యాదపోకుండ • మసలినావు
జీవితాంతముదాఁకఁ • జెప్పక నాగుట్టు
నెలమితోఁ గష్టాబ్ధి • నీఁదినావు

గీ. అమ్మ ! ధాత్రిమతల్లి నీ • వరిగినావె
పంచప్రాణంబులును నాదు • పైనఁబెట్టి
నూఁకలీఁకనిండె నాకును • నాకమునకు
వచ్చుచున్నాఁడ నినుఁజూడ • త్వరితగతిని !

హా ! కాలవదుష్టబుద్ధులారా ! మీ కేమి కీడుఁజేసితిని ? మదనా ! మదనా ! ఇంకెక్కడి మదనుఁడు మదనునకును నాకును ఋణముఁదీరె. (భూమివంకఁజూచి) హా ! తల్లీ ! ఎనుబదినాలుగు కోటుల జీవరాసుల నత్యంతశాంతచిత్తమున భరించు నీకు నేనొక్కరుండ బరువైపోతినా ? హా ! దేవాధిదేవా ! లక్ష్మీసనాథా ! ఆర్తరవంబువిన్నంతఁ బర్విడివచ్చువాఁడవే జాలము చేయుచున్నావు. నీకును నాపై ప్రేమ సన్నగిల్లెనా యేమి ?

ఉ. ఎక్కడనున్నవాఁడ వికఁ • నేమియొనర్పఁగ నున్నవాఁడవో
అక్కట ? భక్తపాలకుఁడ • వార్తశరణ్యుఁడవంచు నెంతయో
మక్కువఁగీర్తి సేయుదురు • మాయయొ యంతయుఁ గంజనాభ నే
నొక్కఁడనీకు శత్రుఁడనె • యోర్వఁగలాడనె వీరిధాకకున్

(చేతులజోడించుకొని ధ్యానముఁజేయును.)

రాహు:—ఏమి ? ఇంకయు నీప్రార్థనముకాలేదా?

గుణ:—(జాలితో) రాహుకా ! పాపమింకెంతకాల మోజీవింపఁడుగ

దా! ధ్యానించుకొననిమ్ము-నాకు వీనిఁజూచిన జాలివొడము చున్నది.

రాహు:—సరి. నాకు నీవెక్కడదాఁపురమైనాఁడవు! చల్దికివేళమించు చున్నది. (అని విసువుకొనును.)

గుణ:—(తనలో) వీనిహృదయమునందు జాలియిసుమంతయును లేదు. ఈతనిఁ జూచినప్పటినుండియు నామనము నీరగుచున్నది. ఇట్టి మోహనవిగ్రహమును మట్టిపెట్టించుట కేమిహేతువో తెలియకున్నది.

రాహు:—ఇంకను నెంతసేపు. (అని కత్తి నిఁజూపుచున్నాఁడు.)

గుణ:—ఛీ! దుర్మార్గుఁడా! ప్రార్థించుకొననిమ్ము! బిడ్డలగనని వాఁడవౌటచే నీహృదయమును గొడ్డుపోయినది.

రాహు:—గుణకా!- నీమెట్ట వేదాంతముల కేమిలెమ్ము.

బాలు:—(ప్రకాశముగా)

దండకము.

శ్రీనాథ, వైకుంఠవాసా, త్రిలోకైకపాలా, వినీలాంగ, వీరారిభంగప్రతాపా, సతశ్శ్రేష్ఠకల్పా, సదాగానలోలా, సదాభక్తపాలా, సదాత్మా, సురాధీశబ్రహ్మాదివంద్యాంఘ్రినీరేజ, శ్రీవత్స, భూనాథ, ప్రహ్లాదవ్యాసాంబరీషాదిభక్తాళిసేవింపఁగా నారదుండల్లనన్వీణఁ గీలించి నీకీర్తిఁగావింపఁగా లక్ష్మిపాదంబులంబట్ట సంతోషదుగ్ధాంబుధిన్ శేషశయ్యన్ సుఖంబుండు వైకుంఠరమామూర్తరత్నామణీ, భక్తచింతామణీ, వేగరావే. మొరాలింపవే, దీనుఁడన్ నీదుభక్తుండనో దేవదేవా, హరీ, విష్ణు, రోచిష్ణు, జిష్ణూ, సహిష్ణూ, నమస్తే, నమస్తే, నమః॥

రాహు:—ఏమి, యింకను ప్రార్థనముకాలేదా?

బాలు:—(కన్నులువిచ్చి) దైవప్రార్థనమైనది. ఇంకను.

రాహు:—ఇంకను యేమి?

బాలు:—భవదీయ ప్రార్థనము—

రాహు:—నన్ను ప్రార్థించుటయా! యెందులకు?

బాలు:—

సీ. తండ్రులారా! నన్ను • దయఁజూచి కావరే
కన్నీరుఁబాఱ ని • ష్కరణిసేడ్వ,
అన్నలారా! నన్ను • నాదరింపరదేల
దీనతతోడఁ బ్రా • ర్థింపమిమ్ము,
సదయులారా! నన్నుఁ • జంపక విడువుఁడీ
శరణని మిమ్ముల • స్మరణఁజేతు,
వీరులారా! నన్ను • వేధింపఁబోకుఁడీ
స్వేదపూర్ణంబయ్యె • నానుమేను,
గీ. ఎవ్వరికినట్టి ద్రోహంబు • నెంచలేదు,
దిక్కుమాలినవాఁడ నా • దిక్కుమీరె
పుణ్యమబ్బునమీకునన్ • బ్రోవరయ్య
గుణజలధులార! రాహుంక • గుణకులార!

రాహు:—అబ్బో! నీ దీనాలాపముల కేమిలే! ఇదిగో! చచ్చుటకు సిద్ధముఁగమ్ము! (అని కత్తినెత్తును.)

గుణ:—(వారించి) అన్నా! బాగుగ యోచింపుము. ఆతనిపైనాకవ్యాజకృపకలుగుచున్నది. వానినిఁ జంపిన మనకేమున్నది శిశుహత్యాపాతకము.

రాహు:—ఛీ! నోరుమూయుము, నీవు రాజద్రోహివి. (కత్తినెత్తును.

గుణ:—పోనిమ్ము! (అని చేయిఁబట్టుకొనఁబోవును.)

రాహు:—చూడు మిత్రుణమ నిన్నును వానిని యమసదనమునకం పుదును. (అని కత్తి విసరబోవును.)

బాల:—హా! (అని మూర్ఛిల్లును.)

గుణ:—అన్నా! వీఁడు మూర్ఛపోయినాఁడు. ఈయరణ్యమున నేపులియో వీనిని మ్రింగకమానదు. నతిఁ చంపిన పాపము మన కేల? ఏదియేని యానవాలుకొఱకుఁ గోసుకొనిపోదము రమ్ము!

రాహు:—(ఆలోచించి) నీయిష్టము వచ్చినట్లు చేయుము.

గుణ:—ఈ యరణ్యమున మనమేమి చేసినదియు చూచువారెవ్వరు?—ఇదిగో ఎడమకాలున కారువ్రేళ్లున్నవి. ఒక దానిని కోసెదనుగాక' (అని కోయుచున్నాఁడు.)

(తెరవ్రాలును.)

ఇది చంద్రహాసనాటకమునఁ బ్రథమాంకము.

— శ్రీ లలిత చంద్రహాసనాటకము —

ద్వితీయాంకము.

[రంగము:—చందనావతి రాజాంతఃపురము.

కుళిందుఁడును, మేధావియుఁగూర్చుండి యుందురు.]

కుళిం:—ప్రేయసీ? సంతానరహితమైన యీతుచ్ఛ జీవనము వ్యర్థ గదా, యను విచారము దప్ప నామదికింకే చింతయు లేదు.

సీ. రాజచంద్రులనెల్ల • రప్పించి జోహారు
లిప్పించుకొంటిని • యిందువదన,
దుర్వారులగుమద • గర్వాంధులను ద్రుంచి
జయమునొందితినేను • జలజగాత్రి,
"శత్రుభీకర • వీరశరణ" నిపించితి
శూరబృందంబుచే • సుందరాంగి.
మన్నీలరణమున • మర్దించిగైకొంటి
పన్నులనెలమితోఁ • బంకజాక్షి
గీ. ధర్మదూష్యముఁగాకుండ • ధరణినాల్గు
పాదములు నేలుచున్నాఁడఁ • బడఁతియైనఁ
సంతతియులేక పరితాప • జలధిమున్గ
వలసె నేనాఁటి కట్టులుండ • వలెనొ పృథివి!

మేధా:—నాథా! పురాకృతకర్మఫలమనుభవింపక తీరునా!

ఉ. వెన్నెల కొంతకాలమటు • వెన్కను చీకటి వచ్చునట్లు, సౌ
ఖ్యోన్నతి దుఃఖముం దిరుగు • చుండును గాన వివేకులైన వా
రెన్నఁడుఁ జింతనొందరిల • నించుక కష్టమెఱుంగనట్టి వా
రెన్నఁగలేరు సత్యమిది • యేలవిచారము ప్రాణనాయకా!

కుళిం:—చెలీ! నీవనినదియు నిజమే, యైనను "అపుత్రస్యగతిర్నాస్తి" యను నార్యోక్తి మన పాలవర్తిల్లెఁ గదాయని చింతించుచున్నాను.

ద్విపద.

పరమపావనుఁడైన • భగవంతునకును
నిరపరాధునిపైన • నిర్దయబుట్టె,

మేధా:— ఏమిచేసెడివార • మిట్టులఁజేయఁ
గామితంబులనిచ్చు • కంజనాభుండె,

కుళిం:— సంతతిలేకుండ • సంతాపజలధిఁ
బంతంబుననుముంచెఁ • బంకజనయన,

మేధా:—పూర్వకర్మఫలము • పూర్తియౌవఱకు
నోర్వఁగవలెనాథ • యోరిమితోడ,

కుళిం:— అర్థంబుఁ గలిగిన • నవనీశుఁడైన
వ్యర్థంబు పుత్రులఁ • బడయకయున్న.

మేధా:—సర్వసామ్రాజ్య రాజ్యనిర్వాహకులగు మీరేయిక్కటిన విచారించుచున్న నికవారించువారెవ్వరు?

కుళిం:—చెలీ! పుత్త్రుఁడనిన నిహపరసౌఖ్యదాయకుఁడు. అదియుఁగాక

ఉ. ఎందఱు పుత్రులున్నఁగట! • యేమని చెప్పఁగలాఁడ, శీర్షకున్
చందము సేతుకొందునిఁక • సాటి ధరాధిపవర్గమందునన్

గుందుచునుండెనా మనము • గ్రూరతఁ బద్మజుఁడిట్లుచేసెనే
ముందునుపూర్వజన్మకృత • మూరయ నూరకపోదు ప్రేయసీ॥

మేధా:—భూపకులచంద్రమా! సత్యము.+

(తెరలోఁ గలకలము.)

కుళిం:—ప్రేయసీ! ఏమది?

మేధా:—(ఆలించి) పౌరనాదము లట్లున్నవి.

(మఱల తెరలో)

గీ. పెక్కువీరుల రణమున • నుక్కడించి
యవనిఁ జేకొని పాలించి • నట్టి రాజ!
రాజమార్తాండ! మహారాజ! రాజరాజ!
రమ్ము రావయ్య కావంగ • రమ్య చరిత!

మేధా:—ప్రాణనాయకా! పౌరుల యార్తరవంబులగుట నిక్కువంబు.

కుళిం:—ప్రేయసీ! పౌరుల యార్తరవంబులా! నిక్కువము. నేనుఁ బోయి వారిని వారించివచ్చెదనుగాక. (అనిలేచి) చెలీ! చూచితివా! దక్షిణాక్షియు దక్షిణబాహుదండంబును నెట్లదరుచున్నవో!

మేధా:—సత్యము! నాథా, శుభసూచకము.

(తెర వ్రాలును.)

రంగము:—సభామంటపము

[కుళిందుఁడును మంత్రియుఁ గూర్చుని యుండఁగా పౌరులు ప్రవేశింతురు.]

పౌరు:—దండాలు మహారాజా దండాలు!

కుళిం:—పౌరులారా! క్షేమముగనుంటిరా? సస్యములు.—

పౌరు:—(కేకలువేయుచు) అయ్యో, అయ్యో, ఇంకెక్కడిసస్యము
లు? ఇంకెక్కడి సౌఖ్యము. బాబయ్యా! ఆలకించండి.

(అందఱు నొక్కపెట్టున)

ద్విపద.

రాజాధి రాజయో । రాజమార్తాండ
యేజాయనేలుదో । యిందఱ జనుల
ఈయఁజాలముపన్ను । లేమిచేసినను
కాయఁజాలముతెల్లఁ । గారుపందులను
యేపుగపెఱిగిన । యింపైనపైరు
మాపిపోవుచునుండె । మాయజంతువుల
గొఱ్ఱెలు నిఱ్ఱెలు । కోతిమూఁకలును
బఱ్ఱెలుపందులు । బహుళంబులయ్యె
దండాలు మహరాజ దాక్షిణ్యభావ
దండింపవలెజంతు । తండంబు నెలమి
నాలుబిడ్డలు నింట । నాకటిమంటఁ
గాలుచుండిరి వారిఁ । గాపాడుతండ్రి
దారిద్ర్యదుఃఖాబ్ధి । దాటించుతరణి
మారాజచంద్రమ । మమ్మేలుమయ్య! ॥రా॥

కులిం:—ఎంతకష్ట మెంతకష్టము! (చెవులుమూసికొని) మంత్రివ
రా! మానవవర్మా! మనరాజ్యమునకెట్టి దురవస్థతటస్థమైనది

చ. వెలువక దంతితోనయిన • విక్రమకేళి యొనర్పఁజాలుని
ష్ఠురకరవాల పాణులగు • శూరులసర్వభటాళిమున్నుగా
సరగున లస్త్రశస్త్రములు • నన్నిటి నాయితపర్చుమయ్య నే
నరిగెద వేటకైరిపు మృ • గాళినిఁదున్మింప సమర్థశేఖరా!

మాన:—చిత్తము! ఎవఁడురా! అక్కడ

ఫణిహారుఁడు:—చిత్తముస్వామీ (అనిప్రవేశించును)

మాన:—సేనాధిపతితో వేటకుఁదగు సేనలునుపరికరములను సిద్ధపరు
పుమని రాజాజ్ఞగా చెప్పుము పొమ్ము.

ఫణి:—చిత్తము. (నిష్క్రమించును.)

కులిం:—పౌరులారా! వేటకైవచ్చుచున్నాను. భయమువీడిమీమీ
నిలయములకుఁ బొండు.

పౌరు:—మహాప్రసాదము. జయము! మహరాజా! జయము!!

(నిష్క్రమించును)

ఫణి:—(కొంచెమాలస్యముగా ప్రవేశించి) ప్రభువారి యాజ్ఞాను
సారమన్నియు సిద్ధముగానున్నవి.

మాన:—రాజచంద్రమా!

ఉ. వేటకుసిద్ధమయ్యె నృప • వీరులుఁ బేరులు దంతిమూఁకలున్
గోట నగారమ్రోగెనది • గో మనమీక్రియఁ జాగుసేయఁగా
నేటికి వన్యజంతువుల • నేసెడు వేళయతిక్రమించు బా
హాటముగాఁగఖేలన వి • హారము సల్పఁగఁబ్రొద్దుపోయెడిన్

కులిం:—లెమ్ము.

(తెరవ్రాలును.)

రంగము:—అడవి.

(కులిందుఁడు ప్రవేశము.)

కులిం:—(తనలో) క్రూరవన్య మృగంబులు మద్బాణనిహతి నంత
మొందినవి. ఇఁక పౌరులిండ్లకడసస్యములవీడి నిర్భీతినురములఁ
గరములిడి నిద్రింపవచ్చును. మృగయావినోదంబునఁ ద్రో
వదప్పివచ్చితిని. మానవవర్మయు సేనలును నెటకోపోయిరి. వా

రిని కలసుకొనుట యెటులనో తెలియకున్నది (ముందుజింకను జూచి ఆశ్చర్యముతో) ఏమి! ఆశ్చర్యము! బంగరుకురంగ శాబకము నిశ్చలినాయెదుటనే నిలచియాడుచున్నది. దీనినెట్టులైనఁబట్టి పట్టమహిషికీయవలయును. ఆమెకుశీఘ్రనినఁజాలవీశ్రితి.

ఉ. బంగరుమేనితో జలజ • పత్రసునేత్రయుగంబుతోడ, నా
ముంగటనిల్చెనీహరిణి • ముట్టఁగనేగినఁ బాఱుఁదీని న
ఖ్భంగిమదీయ పాశమున• బట్టుదువ్యాకుల చిత్తమైన నా
యంగనకెట్లుఁ జూపుదు న • హా! యిదెచంగున దాటిపోయెడిన్

(అని దానితోఁ బఱ్వెడును.)

రంగము:—అడవిలోని మారుతోవ

(బాలకుఁడు ప్రార్థనఁ గావించుకొను చుండును.)

బాల:—హా! ఆర్తరక్షామణీ! పరమదయాళూ! తుట్టతుదకు నాకెట్టియిక్కట్టులసంఘటింపఁజేసితివి? ఆ తలవరుల నాశిరము నేటికి ఖండింపనిచ్చితివిశాప్త! నిర్జనారణ్యమున నేకాకినై యింకెంత కాలమిటుల జీవించుట?

గీ. సింహశార్దూలములు కొండ • చిలువవేలమి
నాటలాడుచు విహరించు • నట్టిచోట
రాత్రియుఁ బవలెఱుంగఁగ • రానిచోటఁ
గడపుచెట్టులు, కాలంబు• గమలనయన!

ఓవ్యాఘ్రాది మృగావళులారా! నాపాపపురక్తము మీకోటికిఁ జేదగునా? నాయీశరీరముమీకు విషతుల్యమగునా? నన్నేలిక నంత మొనరింపరు! మనోహరసుందరనయనంబులఁ గాలిం

పఁజేయుచు చూపరుల నానందాంబుధినింపు హరిణసంఘంబుల నేటికిమట్టు పెట్టెదరు? ఓకొండచిలువలారా! నన్నేల మ్రింగరు? నేనుమీకుత్తుకల నడ్డుకొందునాయేమి! ఓదేవాధిదేవా! లక్ష్మీసనాథా! ఈనిరర్థకమగుతుచ్ఛ జీవనము నేటికిఁ గల్పించితివి? విశ్వాకారుండవై విశ్వమునకు విశ్వంబుశేయుచిన్మయుఁడవు. సచ్చిదానంద స్వరూపుఁడవు. ఆర్తరక్షణపరాయణుఁడవు తండ్రి!

ద్విపద.

పరమపావననామ । పంకజనాభ
నరసింహముర వైరి । నారాయణాఖ్య
నీలాంగమృదుచేల । నిత్యకళ్యాణ
లోలవిలోచన । లోకైకనాథ
నిరపరాధునినాకు । నిర్దయనిటుల
భరియింపరానట్టి । బాధలనిడితె
ఎక్కడికేగుదు । నెయ్యది తెరవు
దిక్కెవ్వరికనాకు । దీనుఁడనైతి
క్రూరజంతుయుతము । ఘోరకాననము
నేరీతిఁ జరియింతు । నెట్టుజీవింతు
కక్షయేనాపైని । కరుణింపవేగ
రక్షించుభూనాథ । రమ్యచారిత్ర! (అని ధ్యానించును)

కుళిం:—(ప్రవేశించి) ఆహా! యామృగ మెట్టులఁబోయినదో కానవచ్చుటలేదు. దుర్గమారణ్యమున నింత దవ్వుదాని నేనువెంటఁబఱ్వడివచ్చి కడుంగడు డస్సితిని.

చ. బడలితిదాహమయ్యెనికఁ • బట్టఁగఁజాల కురంగశాబకం
బడవినినెట్టుబోయెనొకొ • టా! కడుమోసము సంఘటిల్లె, నే
దుడుకుతనంబునన్ హరిణి • తోడుతఁ బఱ్వితిఁ గాఁగనేల, ప్రి
యులను సైన్యముల్ విడచి • కాననమందు చరింపనేల? హా

మ. హారిణీ! యెంతటిదాన వేయకట న • న్నర్థాట విం డించి యె
త్తెరగుల్ దాటితొ కానరావు విలస • ద్దివ్యాంగి లోలాక్షిరో
ష్ఠరబింబాధరి చెంతనుండుటకుగా • వాంఛించినిల్ బట్టఁగా
దరిఁజేరన్, వడిచంగుమంచు పొదలన్ • దాగంగనీ కేటికే!

పూర్వము హరిశ్చంద్రుఁడును శ్రీరాముఁడును లేడికై కడు దవ్వరిగి యనేక కష్టములబాల్పైరి. ఏమిజరుగనున్నదో తెలియకున్నది. ఈవృక్షచ్ఛాయ విశ్రమించి మఱి వెడలెదఁగాక! (ఆలించి) ఇక్కడ నెక్కడనో నరస్వరము వినవచ్చుచున్నది. చూచి వచ్చెదఁగాక! (అని ముందుకునడచి బాలుఁగాంచి) ఆహా! ఏమి? ఈ మోహనవిగ్రహము నే తల్లిగన్నదో కదా?

సీ. అరవిందమో లేక • శరదిందుబింబమో
సుందరాకారుని • సొగసుమోము
జలజంబులో లేక • జలచరంబులొ లేక
తరుణవయస్కు నే • త్రద్వయంబొ
కరితుండయుగ్మమో • కలువతూఁడులొ లేక
బాలకునాజాను • బాహుయుగమొ
ఘనసంతతియొ లేక • ఘనభృంగసంతతో
కుసుమాస్త్రసము బాలు • కుంతలములొ
గీ. మేలిమియొ లేక యర్భకు • మేనొయిద్ది
యహహ! విస్మయమొనరించు • నజునికైన
పీనియందంబు పల్కులు • వీక్షణములు
దైవభక్తియు నిశ్చల • తత్వమరయ!

విలాసార్థము బాల్యరూపమును వహించిన జయంతుఁడో కంతుఁడో- వసంతుఁడో గాక యీతఁడు కేవల నరమాత్రుఁడు,

గాడు. నిర్జనారణ్యమున నిట్లు నిశ్చలమనస్కుఁడై యుండుటకు హేతువెయ్యదియో పాలుపోకున్నది. దరికిఁబోయి పలుకరించి చూచెదఁగాక! (ప్రకాశముగా) బాలకా! గంధర్వకుమారుండవో, యక్షతనయుండవో- కిన్నరపుత్రుండవో తెలియకున్నది. ఇట్టి ఘోరవనాళుల సంచరింప హేతువెయ్యదియో పాలుపోకున్నది. నీ వెవ్వరివాఁడవు. ఇందువిహరించుటకుఁ గల హేతువెయ్యది?

బాల:—(తనలో) ఏమి నాభాగ్యము! శ్రీమన్నారాయణుండే నాకు మానవస్వరూపమునఁ బ్రత్యక్షమాయెను! ఇక నాకష్టములు గట్టెక్కినవి. (నమస్కరించి ప్రకాశముగా) కేవలలీలామానుషవిగ్రహా! పేదకుఁ బెన్నిధానమటుల నాకు భవదీయదర్శనము సంప్రాప్తమైనది. భవత్కరుణాతరణిచే నాదుఃఖాంబుధి దాటఁగలనను ధైర్యము వొడముచున్నది.

చ. జనకుఁడుఁ యుద్ధరంగమున • సాహసలీలఁ దృజించిప్రాణముల్
చనియెదివంబు- దల్లియును • శత్రులబారికిఁ జిక్కకుండఁ గా
ననలమునందుగూలె నిఁక • నాదరతన్ ననుఁ గన్నబిడ్డగా
పెనిచినదాదియున్ భువిని • వీడె ననాథుఁడ నైతి భూవరా!
(అని దుఃఖించును)

కులిం:—(తనలో) దేవా! భవద్దయారసము నీచిన్నిపాపనిపై నెం… లకుఁజిల్కవు? నీవు దయామయుఁడ వనిపించుకొనుటయే కాని కరుణయొక్కింతయుఁ గానఁబడదేల? జనాహ్లాదకరములైన వానియందు నీ కయిష్టమూ యేమి? మహేశ్వరా!

చ. జలనిధియందు రత్నములఁ • జందనవృక్షము కాననంబులో
నలపసిఁడిన్ మహాద్రిదరు • లందునఁబెట్టితి వేమిన్యాయమో.

తెలియదు, ఇట్టిసద్గుణుని • దీనునిజేసితి, దుఃఖవార్ధిలో-
నిలిపితి సంచరింపనిక • నిర్జనకూ్రర వనాళిఁజూపితే!

(కొంచెముసేపూరకుండి) లేదు. లేదు. నీవు నిజముగ దయామయుఁడవు. భక్తపాలకుఁడవు. ఆర్తశరణ్యుఁడవు. లేనిచో, పుత్రవిహీనుఁడగు నీ నిర్భాగ్యునకిట్టి మనోహరమూర్తి నెందులకు సంఘటింపఁజేయుదువు! (ప్రకాశముగా) కుమారా! నీవుత్తమ వంశజునివలె కాన్పించుచున్నావు. ఇటువినుము.

సీ. కలవు, భాసురవజ్ర • కాంచననిర్మిత
గోపుర ప్రాసాద • కుడ్యతతులు
కలవు, మానితశుక • కలకంఠవిస్ఫుటా
రావవిరాజితా • రామములును
కలవు, కంకేజాత • కల్హారహల్లక
కైరవోల్లసిత • కాసారములును
కలవు, రత్నస్వర్ణ • కలిత పీతాంబరా
భరణ కస్తూరికా • వస్తువులును
గీ. లెమ్ము! బాలక, భోగింప • రమ్ము త్వరిత
గతినినాతోడ చందనా • వతికి, నీదు
మోహనాకార రేఖాప • మున్నతంపు
మృదులదేహంబు వనముల • మెలఁగలేదు!

మఱియుఁ గుమారకా! (అని చేయిఁబట్టుకొని)

సీ. ఆటలాడఁగనీకు • నతుల రత్నస్వర్ణ
ఖేలనవస్తువుల్ • చాలఁ గలవు
మాటలాడగనీకు • మంజుల వాక్ప్రౌఢి-
గురియు శుకములకుఁ • గొదువలేఁ-

గోటుసేయఁగనీకుఁ • గోమరౌను దివ్యాంబ
రాభరణంబులు • కరుదులేదు
సాటిబాలురటన్న • సద్గుణ భూషణుల్
సుందరుల్ • మంత్రిల సుతులుఁగలరు
గీ. తలనిఁగుదువఁగహేమ పా • త్రాన్నముండె
పవ్వళింపఁగ విరిజాజి • పాన్పులుండె
రమ్మ జాగేలనాతోడ • రమ్యహర్మ్య
సౌధములయందు వసియింప • సంతసింప! (ముద్దిడుకొనును)

బాలః—(సంతోషముతో)

చ. పరమదయాళుఁడైన హరి • పాదపయోరుహ చింతనంబునన్
శరభమృగేంద్ర సంతతులు • సమ్మతిఁ గ్రుమ్మరు నీవనాళులన్
దిరుగఁగదీరనింక మతి • దీనతనుండి తొలంగిపోదునో
నరవర నాదుకష్టములు • నాశనమొందె సుఖంబుచేకుఱెన్.

కుళిం:—(ఆనందముతో) కుమారా! ఇంక నీవు నా కుమారుఁడవు. రమ్ముపోదము. మనకై మంత్రిలెదురు చూచుచుందురు.

(అని యొకరికరముల నొకరుబట్టుకొని నిష్క్రమింతురు)

(తెరవ్రాలును)

రంగము:—చందనావతిపురము

ప్రవేశము దుష్టబుద్ధి

దుష్ట:—(తనలో) నామనఃక్లేశము నిశ్శేషమైపోయినది. అపుత్రకుఁడైన కుంతలదేశాధీశుని పుత్రిని, తప్పక నా కుమారుఁడైన మదనునకీయఁగలఁడు. దానంజేసి గురుతరరాజ్యలక్ష్మి నాద

నుండే భవిష్యత్పతియగును. లోకకంటకుఁడైన యీ యనాథ బాలకుఁ జంపించితినిగదా? ఇఁక భయమేమున్నది? కుంతల రాజ్యమునకై కలహించువారెవరు? కాని, నాకింకొక భయ మొడముచున్నది. (ఆలోచించి) మా చక్రవర్తికి సామంతుఁడైన యీ కుళిందభూపాలకుని కుమారుఁడ జేయులగు మన్నీల జయించి చక్రవర్తిపుత్రికా జననదినమహోత్సవమున కనేక రత్నభూషణాంబరములఁ గానుకగాఁ బంపించెనఁట. ఆతఁడు విద్యానిధియు సౌందర్యఖనియని లోకప్రఖ్యాతి. అందుచే నొకవేళ చక్రవర్తి తన కూతురు నాతనికిచ్చి వివాహముఁ జేయుఁగద! అదియుఁగాక కుంతల కుళిందభూపాలురిలో నొకరియందొకరి కత్యంత మైత్రి కలదు. (ఆలోచించి) అన్నన్నా! మఱల నెంతచిక్కు తటస్థించినది. ఆ దైవజ్ఞుని మాటలనమ్మి నిరపరాధుఁడగు యీ యనాథడింభకుఁ జంపించితిగదా? మఱల నీతఁడొకఁడా? (కొంచెము సేపూరకుండి) ఈదుష్టబుద్ధి బొందెయందాయు వున్నంతకాలము కుంతల సింహాసనము నింకొకఁ డధిష్టింపలేఁడు.

గీ. నాదు మేనజీవ • నాడుల రక్తంబుఁ
బాఱుచుండ దుష్ట • వీరుఁడొకఁడు
కుంతలంబు నెట్లు • కూరిమి బాలించు
సింగమున్న కడకు • జింక చనునె?

(కొంచెమాగి) కుళిందుండపుత్రకుఁడు కద!-ఏమి యీవిచిత్రము- కానుకలఁ దెచ్చిన యాతని పురోహితుఁడు కుళిందపుత్రుఁడు చంద్రహాసుఁడని వచించె- ఈ విషయమూహింపవలసినదే!- ఆతని పుత్రుఁడైననుఁగాక పోయినను సామంత

రాజులలో నిట్టి వీరాగ్రేసరుఁడును, సౌందర్యశిఖామణియు, విద్యానిధియునుండుట ముందున కెన్నటికైన ముప్పే! చక్రవర్తికిఁగూడ యాతని కానుకలఁజూచినతోడనే యాతనియందు ప్రేమకలిగినటుల కూడ నేనూహింపఁగలిగితిని.— కావున యేదియేని యుపాయమును బన్ని చంద్రహాసుని వధింపకతీరదు. నేనిప్పుడే కుళిందుని మందిరమునకుఁ బోయెదను. (నిష్క్రమించును.)

రంగము:—కుళిందుని భవనము.

—:0:—

[కుళిందుఁడును దుష్టబుద్ధియు గూర్చుండి యుందురు.]

కుళిం:—అమాత్యశేఖరా! మిత్రసత్తమా! బహుకాలమునకు మీ దర్శనము సంప్రాప్తమైనది. నామానసకాసారము సంతోషాంబువులచేఁ బూరింపబడినది. మీకును మీవారికినిఁ గుశలంబేకద!

శా. మీరాజేంద్రుఁడు కుంతలాధిపుఁడు ల • క్ష్మీయుక్తుఁడై రాజ్యమిం
పారన్ బాలనఁ జేయుచుండునె? యమా • త్యశ్రేణికిన్ సేమమే
పౌరుల్ భక్తిధరాధినాథునకుఁ గ • ప్పంబిచ్చి ప్రార్థింతురే...
ఘోరారణ్యమృగాళివాతఁబడకన్ • గోవుల్ సుఖంబుండెనే!

దుష్ట:—రాజచంద్రమా! దైవకటాక్షమున నందఱు క్షేమముగనున్నారు. ఇచ్చట మీవారందఱకును క్షేమమా? పొరబడితిని కాను మీయట్టి ప్రభువు రాజ్యముఁ జేయుచుండ వేఱక్షేమమడుగవలయునా? మీరు చక్రవర్తి కంపించిన రత్నభూషణాంబరములం గని యాతఁడెంతయో సంబరపడెను.

కుళిం:—వయస్యా! ధన్యుఁడను.

దుష్ట:—మిత్రమా! మీ కుమారుఁడు బాహువీర్య పటుశౌర్యస్ఫూర్తియనియు, భువనైక సుందరుఁడును విద్యావైభవుండనియు వినుటయేకాని కనియుండలేదు. నేటికి మీదేశమునకు రాఁ దటస్థించినందులకాతనిఁ గూడఁ జూడ నుత్సాహము వొడముచున్నది.

కుళిం:—సేవకా: చంద్రహాసు నిటకొకసారి తోడ్కొనిరమ్ము.

సేవ:—చిత్తము. (నిష్క్రమించును.)

దుష్ట:—(తనలో) చంద్రహాసుని వృత్తాంతము నడిగిన కుళిందుఁ డేమనుకొనునోగదా! (ఆలోచించుచుండును.)

చంద్ర:—(ప్రవేశించి) జనకా! నమస్కారము.

కుళిం:—తండ్రీ! కుంతలదేశామాత్యుఁడు నిన్నుఁ జూడఁగోరి యిట విచ్చేసెను. కాసపిలిపించితిని. ఇటఁగూర్చుండుము.

దుష్ట:—(తనలో) ఈతఁడుమున్ను నేఁజంపఁబంపిన యనాథబాలకుని వలెఁ గాన్పించుచున్నాఁడు. దుర్మార్గులైన యాతలవరులు వానిని జంపకుండ విడువలేదుకద! ఈయనుమానమేల? ఆనవాలుగా నాతని కాలివ్రేలి నొకదానినిఁ గోసితెచ్చి నాకుఁ జూపిరే! (చంద్రహాసునవలోకించి) కట్టా! నేనెంత మోసపోయితిని! ఈతని వామపాదంబునందలి యాఱవవ్రేలొకటి కోసిన యానవాలున్నది. ఆయనాథబాలకునకును వామపాదంబున కాఱువ్రేళ్లున్నవి. అన్నా! నన్నాతలవరులెంత మోసముచేసిరి ఆదుష్టుల దివికంపక నాకనులకు నిద్దురవచ్చునా! (తల పంకించి, ఆలోచించి) తొందరపడనేల! నేనిప్పుడైన వీనినంత మొందింపఁగలను. ఓరీ! తులువా! తలవరుల మోసవుచ్చి తప్పించుకొనివచ్చితివా! వంటయింటఁజొచ్చిన కుందేలవు నీవెందుఁ బోవఁగలవు! (కొంచెమాగి నఖతోష

ము నభినయించి) రాజచంద్రమా! ఈతఁడే నా భవదీయపుత్ర రత్నము!

కుళిం:—మిత్రమా! ఈతఁడే నాకుమారుఁడుచంద్రహాసాఖ్యుఁడు తన బాహుపరాక్రమంబున శత్రువీరులనని నోడించి వారివలన ననేక మాణిక్యముల బహుమానముగాఁ గొనివచ్చియున్నాఁడు.

దుష్ట:—(నవ్వి) మిత్రచూడామణీ! నీవుధన్యుఁడవు నీబ్రతుకు సార్థకము వంశోద్ధారకుఁడగు చంద్రహాసునట్టి కొమరుండొక్కఁడు చాలఁడా?

గీ. తనయులను నూర్గురనుఁ బొంది తనదుకులము
క్షయముగావించుకంటె నీచంద్రహాసు
నట్టికొమరుండుఁ జాలఁడే యవని నీదు
వంశపాలన కొఱకు నుష్ణాంశు తేజ.

కాని, యీతని జన్మము నెవ్వరికినిఁ దెలియపరుపవైతిరి!

కుళిం:—అమాత్యరత్నమా! ఈతఁడు నాతనూభవుండుఁగాఁడు కాని, కుమారుఁడటంచు నెక్కుడు ప్రేమతోఁ బెంచుకొనుచున్నారము. వినుఁడు. ఒకనాఁడు నేనరణ్యమునకు మృగయావినోదార్థమైపోవ, నొకచో నీతఁడు నాకు దైవయోగమునఁ జేసి లభించె. కడుపునఁ గనకున్నను కన్నులఁగంటినని భావించి యీతనినింతవానిగాఁ జేసితిని.

దుష్ట:—(తనలో) నేననుకొనిన దంతయు నిక్కువము. (ప్రకాశముగా) రాజచంద్రమా! అడవిని దొరకెనా! అహా! యేమి నీ భాగ్యము! ఈతఁడడవినుంటకుఁ గలహేతువెయ్యది?

కుళిం:—దుర్మార్గులచే కాలివ్రేలినొకదానిఁ గోల్పోఁబడి బాధకోర్వఁ దాళఁజాలక ఘూర్ణిల్లి రోదనముఁ జేయువిని, కనిపెట్టి

కుక్కమాలినవాఁడౌట నాతోడఁ దీసుకొని వచ్చి పెంచితిని. నాటినుండియు నీతనియందు నాకు పుత్రవాత్సల్యత కలిగినది. యౌవ్వరాజ్య పట్టాభిషేకమొనర్చితిని.

దుష్ట:-(తనలో) ఇఁక సందియమేమున్నది? అనాఁడు నేజంపఁబంపినవాఁడే వీఁడు. ఔరా! ఎంతచిక్కు తటస్థించినది. ఓహంతకులారా! మీయంతము నాచేతులనున్నది. త్రిలోకభయంకరుఁడనగు నామాటకుఁ జవఁదాటి, యింకను వసుధఁబెద్దకాలము జీవింప నిశ్చయించుకొంటిరా? ఎంతధైర్యము. ఎంతసాహసము. ఎంతద్రోహము! ఇంకముందటి కర్తవ్యమేమి? (ఆలోచించి) చేయుటకేమున్నది? అదియేమేలు. అంతకంటె నీచంద్రహాసునిఁ జంపనుపాయము వేఱొండు కానరాదు. వీనికి విషము నిచ్చి చంపుమని నాకుమారుఁడగు మదనునకు లేఖ వ్రాసి వీనిచేతనే పంపించెదగాక! ఆతఁడారీతిఁ దప్పక నొనర్పఁగలఁడుఁ బానంజేసినామ నోరథమీఁడేరంగలదు. ఇంతకంటె సులభమార్గము లేదు. కాని, వీనిబంపుటెట్లు? (ఆలోచించును.)

కుళిం:—మంత్రిశేఖరులు యోచనానిమగ్నులైనటులఁ దోచెడిని.

దుష్ట:—రాజ రాజ! నేనిటకు వచ్చినప్పుడు రాజ్యభారమంతయు నాకుమారుఁడగు మదనునిపైనుంచి వచ్చితిని. రాజకీయ విషయములందు ముఖ్యమైనవాటినే యాతనితో జెప్పమఱచి వచ్చితిని. ఇంతదూరమువచ్చియు మరల వెనుకకు బోవవలసివచ్చెఁగాయని యోజించుచున్నాను.

కుళిం:—మిత్రమా! మరలమీరు వెనుకకుఁ బోవలదు. తెలివిగల యాశ్విక యోధునిఁ బంపించెదను. లేఖఁ దయచేయుడు.

దుష్ట:—అట్లుకాదు. అది కడురహస్యము. భటులచే పంపుటయంత మంచిపనికాదు. (యోజించును.)

కుళిం:—అట్లయిన మాచంద్రహాసుఁ డాపనిని నిర్వహింపఁగలఁడు. ఆతని.

దుష్ట:—ఎంతమాట! ఈ సుకుమారుని స్వల్పమగు రాజకీయవిషమంత దూరము పంప నుద్యమింతునా? వలదు. వలదు. నేనే పోయెదఁగాక!

చంద్ర:—అమాత్యశేఖరా!

మ. అనుమానంబిసుమంతయేని వలద • యయ్యా లేఖ నాకిచ్చినే
నినుఁడస్తాచలమందుఁ జేరుటకు ము • న్నే కుతలంబెట్టులో
చనిమీపుత్రునకిచ్చి వచ్చెదను నా • సామర్థ్యముఁ జూపెదన్
జనకా! యాజ్ఞ నొసంగుఁడే నెలమితో • సందేశముఁ దెచ్చెదన్.

దుష్ట:—(తనలో) ఆఁ! హరిణియురుల జిక్కుపడుచున్నది. (ప్రకా) కుమారా! నీవు సుకుమారుఁడవంత దూరమేగఁజాలవు.

కుళిం:—సందేహింపవలదు.

చంద్ర:—సంశయమా! ఎందులకు?

గీ. ఇంటఁగూరుచుండి • యిష్టాన్నముల మెక్కు
నపుడు సౌకుమార్య • మబ్బుమఱియుఁ
గదనరంగమందుఁ • గష్టసమయమందుఁ
గఠినమగును తనువు • క్షత్రియులకు!

దుష్ట:—(సంతోషముతో) చంద్రహాసా! సత్యము! నీవు పరోపకారపరాయణుండవని నేనిప్పటికి గ్రహింపఁ జాలితిని. కార్యసానుకూలమునుఁ జేసి వచ్చెదవుగాక! రమ్ము! కమ్మవ్రాసి యిచ్చెద.

చంద్ర:— తండ్రీ నమస్కారము! నాకు సెలవొసంగుము! పోయి వచ్చెద!

కులిం:— విజయుఁడవై కార్యసిద్ధి బడసిరమ్ము!

(తెరవ్రాలును.)

(రంగము:— కుంతల నగరోద్యానవనము.)

—:o:—

(తెరలో)

ఆ. భానుఁడగ్నిఁ గురిసె • మేనునుకడుడస్సె
దప్పిపుట్టె నిచట • దాహమార్ప
జలముకానరాదు • జలజమిత్రుఁడుఁ గ్రుంక
కుండ జేరవలయుఁ • గుంతలంబు!

చంద్ర:— (ప్రవేశించి తనలో) ఆహా! ప్రచండమార్తాండుని యుగ్రకిరణములచే తనువు కడుండస్సినది. ఎక్కడి చందనావతి యెక్కడి కుంతలనగరము! కంటకభూజయుతంబును క్రూరజంతుసంకులంబును నగు నుగ్రారణ్యమునఁ బడ్వోడివచ్చి హృదయము చాల శ్రమనొందినది. నేనునుఁ గడుదప్పిఁ గొంటిని (ఇటునటుఁ జూచి) అదిగో! ఆకానుపించుచున్న సరసియందు దిగి నాదాహమును పశమింపఁజేసికొనియెదను. (అని కొంచెము నీటినిఁ ద్రాగి) ఆహా! ఏమి యీజలమాధుర్యము? (ఇటునటుఁ జూచి) ఏమి యీవనశృంగారము! ఈయుద్యానవనముఁ బ్రవేశించినతోడనే నాశ్రమయంతయుఁ బటాపంచలై పోయినది. (అని ముందునకు నడచుచు) ఆహా!

ఉ. కమ్మని తావిపుష్పొడులఁ • గాళ్లవిదల్చుచు భృంగరాజముల్
"ఝుమ్మ"ను మ్రోతతో మధువు • జుఱ్ఱుచు గానముఁ జేయుచుండ నీ

రమ్ములమిత్రునిఁ గనుచు • రమ్యముగా వికసించె నెల్లప
ద్మమ్ములు పాంథుగుండియలు • తల్లడమందఁగ మారునమ్ములై!
ఇంకను.

ఉ. సల్లలితంబులైన దళ • పంచయముల్ వికసింపఁదావులన్
జల్లుచునల్ దెసల్ పవన • సాగరమధ్యమునందు పొన్నలున్
మొల్లలుమల్లె పుష్పములు • మోహనరూపమునందె, మన్మథుం
డల్లనవల్లవాధరల • యంగములన్ గుఱివెట్టునమ్ములై!

(ముందుకునడచుచు)

సీ. ఘుమ్ముఘుమ్మను • కమ్మతెమ్మెరల్ జిమ్మెడి
చంపకంబులువిరి • జాజులెలమి
ఝుమ్మనురొదతోడ • సారంగములుఁ దేనెఁ
ద్రావఁగాఁ జేరు మం • దారములును
ఘనసారయుక్తమా • ఘన సారములనీను
సప్తచ్ఛదంబుల • సంతతులును
కంతవసంతుల ఘన • కీర్తిఁ దెల్పెడి
పారిజాతాదిపు • ష్పంబులరయ

గీ. కైరవారవింద • కలితకాసారముల్
పికమరాళకేకి • శుకరవంబుఁ
గలిగి చెలువునొందెఁ • గన్నులపండువై
స్వర్గలోకపుష్ప • వనముపగిది!

(ముందునకునడచి యాగి) రసాల వకుళనారికేళ భూర్జఘనసార చందనాదివృక్షరాజంబులు సూర్యరశ్మిజొరనీకుండఁ జల్లనివాయువుల నొసంగుచున్నవి. ఈవనమన్నివిధములను జనని యనవొప్పు. ఆహా! ఏమి యీ శీ

ప్రథమసుములు మేనుపారవశ్యము నొందినది.

గీ. మలయజపవనుండు • మందయానంబున
వచ్చెనాకు నిదుర • వచ్చుచుండె
శ్రీమన్మందీర్ఘనిచట • శయనించి జనియెదఁ
గాక, మంత్రితనయుఁ • గాంచఁ బురికి!

(అని యొకవృక్షచ్ఛాయను పవళించుచున్నాఁడు)

—:విషయయుఁ గమలయుఁ బ్రవేశింతురు:—

విష:—ఆహా! ఏమి యీవసంతశృంగారము— ఏమి యీవసంతకాంత సమాగమము! కమలా!

ఉ. కోమలమాధవీలతలఁ • గూర్చొని యూగుచు దూపటిల్లియున్
ప్రేమఁ బనర్చుకూటువశ • రీరములంటఁగ జిట్టకంబులన్
మోములనంటుచున్ మెరసె • మోహనిమగ్నములౌచు శారికల్
కామిని! చూచినావె యల • కంతువసంత సమాగమంబిటన్

ఇంకను అటుచూడుము.

సీ. తనివోనిచూడ్కులన్ • గనుచునొండొరు జంట
కోయిలల్ హాయిగా • కూయఁజొచ్చె
ప్రియముఁ బలుకఁ జిల్క • పెంటి భర్తనుఁ గాంచి
ఫలరసంబుల మెక్కి • పలుకఁ జొచ్చె
నెత్తావిపుష్పాళి • నేలఁ జిమ్ముచు భృంగ
రాజముల్ పూవుల • వ్రాలఁ జొచ్చె
కంజాతములఁ దూండ్లు • కడుపార భుజియించి
నిక్కి మరాళముల్ • నిలుగఁ జొచ్చె

గీ. హరిణముల జంట పొదరింట • నాడఁ జొచ్చె
చెలిమి నెమలులు నృత్యంబుఁ • జేయఁ జొచ్చె
విచ్చుమల్లెలు పవనుండు • వీచఁ జొచ్చె
నవ్వసంత శృంగార • గరిమఁ జెలియ!

కమ:—అవునుగాని నెచ్చెలీ! నామాటకు సమాధానము చెప్పవా?

విష:—అబ్బా! ఇంచుకసేపైనను హాయిగా నుండనీయక ఏల యిట్లు నన్ను వేధించుచుంటివి?

కమ:—దీనికొక్క దానికిని సరియగును [illegible]మ్ము మీతండ్రిగారు—

విష:—ఇఁక మాతండ్రిమాటఁ దలంపకుము. నామనము కోపాగ్నిచే రగులుకొనిపోవుచున్నది. పన్నీరుఁ బంకమునఁ ద్రోయనుద్యమించిన దుష్టబుద్ధి దుష్టబుద్ధి— సర్వవిధముల నానుమశాకారుఁడే నామనమును హరించె. అదిగో! ఇప్పటికిని వానిసగు మోము నాకన్నులకుఁ గట్టినట్లగపడుచునే యున్నది— ఆహా! ఏమి యాతని సుకుమారకాయము!— వెడఁదయురము!— ఆజానుబాహువులు!— విశాలమగు ఫాలము!— ఇఁక నే మఱువఁజాల మఱువఁజాల (అని కూర్చుండుచున్నది.)

కమ:—(ఆమె ప్రక్కఁ గూర్చుండి) చెలీ! ఎన్నఁడునునెఱుఁగని యొకసుందరుం గలలోనం గనివానికై పరితపించుట తగునే!— కొమ్మ రమ్మ! పుష్పాపచయమున్ గావింతము. ఇట్టిబెంగ మనమ్మునం దుంచుకొని యీ యన్నపానాదుల నంటక శుష్కించుకొని పోవుచున్నదానవు!

విష:—(నిట్టూర్పు నిగిడ్చి) ఎఱుఁగ కేమి? కుంతలుని పుత్రికాజననదిన మహోత్సవమున కనక భూషణాంబరములఁ గానుకగా నర్పించినపుణ్యశాలి. చందనావతీశ్వరుని పుత్త్రరత్నము.

కమ:—(హేళనఁ జేయుచు) సరిసరి. ఇఁకఁ జెప్పనక్కరలేదు—

విష:—ఏల?

కమ:—కుంతలుఁడెట్టి పుత్త్రవంతుఁడో, కలింపఁగనునట్టివాఁడే!

విష:—నీవు బాణవు. నీతో మాటలాడు సామర్థ్యము నాకు లేదు.

కమ:—కోపమేల నెచ్చెలీ! నేననిన దసత్యముకాదు. పోనిమ్ము. దానికేమి? మన కాలస్యమగుచున్నది. పూలఁగోయుదము రమ్ము.

విమ:—మఱల నా మనమును కలఁచితివి.

కమ:—లేదు. (తెరలో)

మంజరి. కాంతాజనంబులఁ • గలఁత వెట్టంగ
పుష్పచాపంబుతోఁ • బొలుపొందు నట్టి
క్రొమ్మావిచిగురాకు • గొడుగుతోఁ డుతను
నెచ్చెలీ! వలరాజు • వచ్చె కంటివె బాల.

కమ:—అదిగో! మనకై చంద్రరేఖాదులు వచ్చుచున్నారు. రమ్ము. ఇదియే పూలుగోయుటకు మంచి తరుణము.

(ఇద్దఱును లేచి పూలఁ గోయుచు నిష్క్రమింతురు.)

రంగము:—చంద్రహాసుఁడు నిద్రించినచోటు విషయ యొంటరిగఁ బూలఁగోయుచు ప్రవేశించును.

విష:—(తనలో) ఇదిగో! ఇచ్చటి విరిజాజిపూలను నాచెలులుఁ జూడలేదు. చూచినచో వారలే కోసియుందురు. వీని నన్నిటినిఁ గోసి నా మిత్రరత్నములకుఁ జూపి వారిని గేలిచేసెద. (అని ముందునకు నడువఁబోయి నిద్రించుచున్న చంద్రహాసుఁ గాంచి ఆశ్చర్యముతో) ఆహా! ఎవ్వఁడీతఁడు? త్రిభువనైక మోహనవిగ్రహము. విరహిణీజనముల వేఁడి బడలి విశ్రమించిన మన్మథుఁడు కాఁడుగద! ఆహా!

ఉ. అంగజుఁడన్నచో నతఁడ • నంగుఁడు రేనెలఁగేమొయన్న సా
రంగపలాంఛనంబుఁ గన • రాదు ముఖంబున, యక్షుఁడన్న నా
క్ష్మాంగికిఁ బరుండ సౌ నవనిఁ • బార్థివపుత్రకుఁడౌట నిక్క, మే
యంగన వీని బాహుయుగ • మందునఁ జిక్కి సుఖింపనుండెనో!

ఆహా! ఏమి యీ యంగసౌష్ఠవము!

సీ. శ్యామాంకరహితమౌ • చంద్రబింబంబన
వచ్చు నీసుందరు • వదనమరయ
పంకజాతములతోఁ • బంకజాతంబుల
నిరసించు నీతని • నేత్రయుగము
హస్తిహస్తంబుల • నంకంబుఁ జేయు నీ
పార్థివశ్రేష్ఠుని • బాహుయుగము
మన్మథునాస్థాన • మధ్యపీఠికయన
నొప్పు నీయువకుని • యురయుమిగుల

గీ. ప్రీతిఘటించెడి కోమల • పల్లవముల
పైన కోపించురీతిని • పల్లవితము
లైన పాదములొత్తనే • యతివ యెన్ని
వ్రతములనుచేసి పుట్టెనో • వసుధనహహా!

ఈతఁడెవ్వఁడో తెలియరాకున్నది. బాలికావిహారస్థలంబగు నివ్వనంబున నే కాకతైన పరుండుటకుఁ గల హేతువెయ్యదియో పాలువోకున్నది. ఈతనిముఖమును వీక్షించిన దూరప్రయాణముచే బడలినటులఁ దోఁచెడిని. ఈతనిఁ గుమారునిగాఁ బడయుట కీతని తలిదండ్రులెంత పుణ్యులోగదా! నం దేహమేమి:—

గీ. ఎన్ని వ్రతముల సలుప కిం • కెన్ని నదులఁ
గ్రుంకి యెందఱి సేవింప • కుండ వీని
దనయుఁడని పిల్వశక్యమే • ధాతకైన
పరమ పావను లౌహరి • హరులకైన!

ఈతని రూపురేఖా విలాసంబులఁ జూచిన నొకభూతలనాథ

సూనుఁడని తెలియుచున్నది. చక్రవర్తిగానుండఁదగిన లక్ష
ణంబులీతని యందు గన్పట్టుచున్నవి. అపరంజి వలె లావణ్య
పూరితమగు నీతనిశరీర సోయగమునెంతని వర్ణించుదాన!—
మారాకారుఁడగు నీకుమారుంగని యీతని తలిదండ్రు
లెంతమురియు చుండిరోకదా! ఈతనిగాఢముగ నాశ్లేషమొ
నర్చి యర్ధశరీరమోయన, నన్నిటఁ దోడుజూపుచు సేవనితారత్న
ముసంతోషసాగరంబునఁదేలియాడుచుండునోకదా! ఆహా! నా
మెదేభాగ్యము! నామెదేసౌఖ్యము!! నామెదేయానందము!!! ఈ
తఁడుచిర పరిచితునివలెఁ గన్పట్టుచున్నాఁడు. దరికిఁబోయి
చూచెదఁగాక! భయమేలనిదురించుచునే యున్నవాఁడుకదా!
(అనిదరికిఁబోయి) ఆహా! ఏమినాభాగ్యము! త్రిభువనమోహనా
కారసజీవ స్వర్ణకాయుండును రిపువీరహస్తిమస్తకవిదారణకే
సరిభుజవీర్యపటు శౌర్యస్ఫూర్తియు మన్మానససరసీరుహభృం
గరాజంబునగు రాజనందను నిన్నాళ్లకుఁ జూడఁగంటి! చిత్తచో
రా! దొరకితివిదొరకితివిఎందఱుమానవతీమణులమానసములం
గలలోనహరించుకొనిపోవుచుంటివో! యింకెక్కడికిఁబోఁగలవు?

చ. దొరకితి విన్నినాళ్లకిటఁ • దోయజపత్రవిశాలనేత్రనిర్
గరమనురక్తి ముద్దిడకఁ • గౌగిటఁ జేర్చిబిగింపకుండనే
పరుసున వీడుదాన, నినుఁ • బట్టెదఁ గట్టెదఁగల్వతూఁడులన్
దొరకిన వానివీడుదునె • దుశ్చ్యవనుండగుఁగాక భూధవా!

(అనివానినంటఁబోయి) మనమా శాంతింపుము! ఈతఁడాతఁ
డౌనో కాదో యింకను యోజింప వలసియున్నది. (అనిపరిశీ
లించి) సందేహమేల? ఈతఁడేనాచిత్తచోరుఁడు. ఆహా! యీ
సుందరుని పతిగాఁబడయని నాజన్మమేల?

సీ. ఫుల్లసితాంభోజ • పుష్పదామంబుల
నంబకునర్పించి • నట్టి ఫలము
కమనీయరుచి పూర • కర్పూర హారతుల్
శివపత్నికెలమిని • చ్చినఫలంబు
ఘనసారమృగసార • కనక కుంకుమములు
గిరినాథసుతకొసం • గినఫలంబు
మానితామోదిత • మధు రసంబులస్మర
హరుసతికిడినట్టి • యలఘుఫలము

గీ. పొగడవిరిజాజిసంపెఁగ • పూలతోడ
గౌరిఁబూజించినట్టియా • ఘనఫలంబుఁ
గూడియీతనితో నన్నుఁ • గూర్చుఁగాక!
యతులసుఖములనన్ దేల్పఁ • నగునుగాక!

ఓ! సురగరుడోరగకిన్నరఖేచరసిద్ధసాధ్యగంధర్వాదిమహానుభా
వులారా! ఓపృథివ్యాపస్తేజోవాయురాకాశపంచ భూతము
లారా! ఈమోహనాకారుని నాప్రాణనాయకునిగా నొనర్పు
డు—నన్నురక్షింపుఁడు.—ఏమిది?— ఏదియోలేఖ యీత
నికంచుకమునుండి వెలుచేయఁబడుచున్నది.— (అనితీసి)
ఇదిమాజనకుని వ్రాఁతయట్లున్నది.— ఓహో! యిది
మాయన్నయగు మదనుని పేరనే వ్రాయబడియుండెనే!—దీని
నొకసారి విప్పిచూచెదఁగాక! (ఇటునటుఁజూచి) మాచెలికె
త్తెలింకనురారు— (అనివిప్పిచూచి) - (చదువును)

"శ్రీరస్తు చిరంజీవులయిన నా కుమారరత్నము మదనా
ఖ్యునకు. భవజ్జనకుండు దుష్టబుద్ధిత్రికాలములయందునను
నాశీర్వచనములఁ జేయుచు వ్రాయునదేమనిన—

ఉ. ఈతఁడు నాకమిత్రుఁడుమ • హీతలచక్రమునేలఁ గల్గువాఁ
డాతతబాహువీర్యుఁడు గు • ణాఢ్యుఁడు,పుత్రిక! చంద్రహాసుఁడీ
వీతనికిప్పుడే విషము • నిమ్ము విచారణఁ జేయకింకనా
ఖ్యాతిని నిల్పు మత్సుతుఁడ • వైజనియించిన యందుకుక్రియన్"

హా! జనకా! దుష్టబుద్ధీ! ఎట్టిఘోరపాతకమునకు నేఁడొడిఁ గట్టుకొంటివి! ఈదివ్యమంగళ విగ్రహమును మట్టువెట్ట నీ మనసెట్టులొప్పె! నీవిట్టిఘోరకృత్యముం జేయనొడిఁగట్టుకొందువని కలలోనైనను దలంపకపోయితిని నేఁడునీవు నీనామమును సార్థకముఁ జేసికొంటివి.—— ఈతని సుందరవిగ్రహ మెట్టికఠిన పాషాణమునైనను గరగింపఁజేసి నది కాని, నీహృదయవజ్రకవాటమును మాత్రము భేదింపఁ జాలదయ్యె. సకలసద్గుణగరిష్ఠుండవనియు జీవ దయాపరుండవనియు నంచితినే కాని- ఇట్టిచేయు సమర్థుఁడవని నేనెన్నఁడును దలంపనైతి హా! విధీ!—— కానిమ్ము. నీచేఁతకు బ్రతికృతియొఁర్చి యీతని నెట్టులైన రక్షింపఁగలను (ఇంచుక సేపూరకుండి) ఈతఁడింకను నిశ్శంకముగ నిదురఁబోవుచున్నాఁడు- ఈతని నిప్పుడు లేపి నామనోభీష్టము దెల్పి లేఖఁ జూపుదునా.- (ఆలోచించి) కాదు కాదు. మంచి యుపాయమే తోఁగట్టినది. అదియు నాభాగ్యవిశేషమే! (లేఖ జూచి) ఇందు "నాకమిత్రుఁడు" అనివ్రాసియున్నాఁడు. దీనిని "నాకుమిత్రుఁడు" అని దిద్దెద. ఇఁక "విషమునిమ్ము" అన్న వాక్యము నెట్లు దిద్దఁగలుఁగుదును? ఆఁ! అవును. కొంతనాపేరుఁ బోలియున్నది గాన విషమును "విషయ" గా దిద్దెదను అయినచోనిఁక సందియమేమి! బాగుగా సరిపోయినది. (అని కాటుకనీటితో దిద్ది) ఇంకొకసారి చదివిచూచెదఁగాక!

ఉ. "ఈతఁడునాకుమిత్రుఁడుమ • హీతలచక్రమునేలఁ గల్గువాఁ
డాతత బాహువీర్యుఁడుగు • ణాఢ్యుఁడుపుత్రిక! చంద్రహాసుఁడీ
వీతనికిప్పుడేవిషయ • నిమ్మువిచారణఁజేయకింకనా
ఖ్యాతిని నిల్పుమ త్సుతుఁడ • వైజనియించిన యందుకుక్రియన్.

(మఱల నుత్తరము నెప్పటియట్లుఁ బెట్టి) ఆహా! నామనసిప్పటికిఁ గుదుటఁబడినది. సందియములేదు. ఇఁక నీతఁడు నాచేఁ బట్టఁగలఁడు. మామయన్న యీయుత్తరముఁ జూచినవెంటనే నన్నీతనికిచ్చి తప్పక వివాహముఁ జేయఁగలఁడు. ఇఁకనిర్భీతిఁ సంశయమా! నన్నుఁ దొలఁగిపొమ్ము! విచారమా! భగ్నముగమ్ము! మోహమా! వీనినావహింపుము! ప్రేమమా! నన్నాతనితోఁ గట్టివేయుము! వసంతకా! నీవునా సేవకుఁడవు!- మన్మథా! నీవునాబానిసవు! కాలచక్రమా! త్వరగఁ దిరుగుము! నిద్దురా! నీవింక వీనిని విడచిపొమ్ము! (అని నిష్క్రమించును)

చంద్ర:——(లేచి తెరిబారఁ జూచి) అబ్బా! ఎంతనిద్దురపట్టినది. (లేచి)

ఉ. భానుఁడు జేరెనెమ్మదిగఁ • బశ్చిమభూధరమందు బద్మముల్
మానముఁబూని నిద్రఁగొనె • మాటికివీచెఁ దొడంగ దక్షిణా
సూనసుగంధ వాహకుఁడు • చొక్కిమరందముఁగాని భృంగముల్
గానముఁజేయఁ జొచ్చెనిఁకఁ • గానఁగఁబోవలె మంత్రిసూనునిన్.

(తెరవ్రాలును.)

—:ఇది లలితచంద్రహాసనాటక మందలి:—

—ద్వితీయాంకము—

—: శ్రీ లలిత చంద్రహాసనాటకము :—

తృ తీ యాం క ము.

రంగము:—కుంతలనగరము.

[ప్రవేశము:—చంద్రహాసుఁడు.]

చంద్ర:—ఆహా! యీ పట్టణవైభవమును వేనోళ్లుగల యాదిశేషు నికైనను వర్ణింప శక్యముకాదు. ఇది లక్ష్మీకావాసము.

చ. అనుపమరత్నకుడ్యములు • సంబర చుంబితగోపురంబులున్
గనకమయూఖసన్మణి వి • కాస కవాటగృహాంతరాళముల్
వనజమరాళసంకలిత • వారితటాకము లగ్గలంపుమేల్
వనములుఁగల్గు నీపురము • వాసవయోగ్యముఁగాదె లక్ష్మికిన్

ఆవనమున నిదురించుచు నింతజాగుఁజేసితిని.

గీ. ఇనుఁడు పశ్చిమవారాశి • కేగకుండఁ
జేరుదును కుంతలంబని • చెప్పివచ్చి
నాఁడ జాగయ్యెనేమొ యీ • నాటికింక
మంత్రితనయునిదర్శించి • మరలిపోవ.

ఇఁకనైన నాలస్యముఁజేయక మంత్రికుమారుందర్శించి యీ లేఖ నాతనికీయవలయును. అదిగో! అదియేకాఁబోలును మం

త్రిభవనము! (నిష్క్రమించును.)

రంగము:—మదనుని మందిరము;

—:o:—

[మదనుఁడును చంద్రహాసుఁడునుఁ గూర్చుండియుందురు.]

మద:—మహాత్మా! కుళిందపుత్రరత్నమా!

ఉ. వింటిని మీప్రతాపమును • విశ్రుతకీర్తి దిశల్ ధ్వనింప, నేఁ
గంటిని మీదువిగ్రహముఁ • గన్నులకఱ్ఱువు దీరునట్లు, నేఁ
డింటను లేఁడు మజ్జనకుఁ • డేగె విదేశముఱాఁగలండు, మీ
వంటి మహాత్ములన్ గనుట • పావనమయ్యెను దేహగేహముల్.

చంద్ర:—మీపొగడ్తకు సేనర్హుఁడనుగాను. భవజ్జనకుఁడు బాల్యమి త్రుఁడగు మాజనకునిఁ జూడఁగోరి మాపురివిచ్చేసెను. మీ తండ్రిని యాదరంబున నాకొకలేఖ వ్రాసియిచ్చెను. దీనింగనుఁ డు. (అని కమ్మనందిచ్చును.)

మద:—(తనలో, చదువుకొని) ఆహా! ఏమి యీతఁడు మాజనకు నకు మిత్రుఁడా? విషయనీతనికిచ్చి వివాహముచేయవలయు నా? ఆహా! ఏమి భాగ్యము! పొరపడితినా? లేదు. లేదు. తనివితీరకున్న దింకొకసారి చదివి చూచెదఁగాక!

ఉ. ఈతఁడు నాకు మిత్రుఁడు మ • హీతలచక్రమునేలఁ గల్గువాఁ
డాతత బాహువీర్యుఁడు గు • ణాఢ్యుఁడు పుత్రిక! చంద్రహాసుఁడీ
వీతనికిప్పుడే విషయ • నిమ్ము విచారణఁజేయకింక, నా
ఖ్యాతిని నిల్పుమత్సుతుఁడ • వై జనియించినయందుకిక్రియన్

ధన్యులము! ధన్యులము! ఈమారాకారుండు నాసోదరికిఁ దగి న వరుండు ఇట్టిదాంపత్యమే దాంపత్యము!

సీ. సుందరాకృతి యందు • సుమశరుండీతఁడు

నాతని రాణియా • నబలవిషయ
విద్యాగరిష్ఠత • వేధయానీతఁడు
నాతని రాణియా • నబలవిషయ
సత్యపాలన హరిశ్చంద్రుఁడా నీతఁడు
నాతనిరాణియా • నబలవిషయ
సద్గుణరాశికి • సత్యవంతుఁడితండు
నాతనిరాణియా • నబలవిషయ

గీ. గుణము విద్యయు రూపంబుఁ • గూడెనిన్ని
విధుల నీతని కామెకుఁ • బృథివినిట్టి
దంపతుల సౌఖ్యమెన్నఁగాఁ • దరమెయెట్టి
వారికైనను ఖగనాథ • వైరికైన!

ఈతనికి చంద్రహాసుఁడను నామమెవ్వరుంచిరో! ఆహా! సార్థకము! ఈతనివర్ణించుటకు నాకుఁదరము కాకున్నది.

ఉ. జనకుఁడువిద్యయున్యశము • శౌర్యముధైర్యము నెంచిచూచుఁద
జ్జనని ధనంబు సుందరత • సంస్కృతశీలము నెంచు వీనియం
దనువగునన్ని సద్గుణము • లారయ నిట్టివివేకమూర్తికి
దనయనొసంగు చింతయును • ధన్యము పుణ్యముకీర్తివంతముః॥

మాజననీ జనకులు ధన్యులు నాసోదరి విషయ సౌభాగ్యమెన్నఁగా నజునికైనను వశముకాదు. (విషయనుద్దేశించి) సోదరీ నీవిట్టి భర్తచేట్టబట్టి త్రిలోకములనేలఁ జాలుదువు.

ఆ. అజుఁడు విద్యలోన • నంబుజనాభుండు
సుందరాకృతి ఘన • శూలిభూతి
యింకదైవ మొండు • నీకేల సోదరీ
పతిమెచాలు నీదు • వ్రతముపండె!

చంద్ర:—అమాత్యనందనా! మీ కెద్దియో యోజించుచున్నటులఁ దోఁచెడిని.

మద:—(తనలో) ఈలేఖయందలి సంగతియీతనికిఁదెలియదు కాఁబోలును. వివాహావిషయమనిముందుగఁ దెల్పిననీతఁడందులకియ్యకొనునో లేదోయని మాజనకుఁడాసంగతి నీతనికిఁ దెలియపఱచి యుండఁడు. ఆసంగతి నేనిప్పుడే యీతనికి విశదపరచెదఁ గాక! (ప్రకాశముగా) రాజనందనా? చెప్పకదాఁపనేల!

చంద్ర:—(ఆశ్చర్యముతో) ఏమది?

మద:—ఏమియును లేదు.

సీ. ఏపద్మముఖిఁ జూచి • యిందిందిరంబులుఁ
జేరునోమధుపాన • చిత్తమునను
ఏలతాతన్వితా • నెలమిఁ బూవులుగోయఁ
గందునోమృదుహస్త • కంజయుగము
ఏకుటిలాలక • యెలుఁగు నాలించినఁ
బల్కునో కోయిలల్ • చిల్కలెలమి
ఏలోల నేత్రితా • నించుకనడయాడ
నరుగు నోవెనువెంట • నండజములు

గీ. అట్టిసుకుమారి సుందరి • యౌవనాంగి
నాదు సోదరి విషయను • నాదరమ్ముగ
నీకుఁబెండిలిఁ జేయఁగా • నిశ్చయించి
వారిసెమాతండ్రి వేయేల • వసుమతీశ!

కావున యించుకయేనియు సంశయంబు నీమదిఁజొరనీయక కుసుమకోమలియగుమావిషయంబెండ్లియాడిమమ్ములధన్యులఁ జేయుము. ఇదియేమాతండ్రిగారి ప్రార్థనయు నాప్రార్థనయు

చంద్ర:—(తనలో) ఆహా! ఏమియీయమాత్యశేఖరుని యవ్యాజకృప!

మ. అలనాఁడ క్రమమెంచియుగ్రుఁడయిన • న్నర్థాటవిండించియున్
దలఖండింపుఁడటంచుఁ బంపియిపుడీ • దాక్షిణ్య చిత్తంబునన్
జలజాక్షిన్ దనపుత్రి నాకొసఁగియున్ • సంతోషమేపాఱఁగా
నిలవైవాహిక మాచరింపుమనితా • నిట్లేలకో వ్రాసెహా!

(ఆలోచించి) సంశయింపఁ బనిలేదు. ఇదినిక్కువమగు ప్రేమయే! లేనిచోఁ దనపుత్రికా రత్నమునిచ్చి వివాహముఁ జేయ నిశ్చయించునా?

క. సదమల హృదయుండ యి స
మ్ముదమున నాకిపుడుఁ దనదు • పుత్రినొసఁగఁగా
మదనునకుఁ దెలియపఱచెన్
గదధన్యుఁడ నింకమనమ • కలతఁ బడకుమా!

మద:— మీరేలొకో సంశయించుచున్నటులఁ దోఁచెడిని.

చంద్ర:— మంత్రినందనా! సంశయమెంతే మాత్రమును లేదు. కాని, యుద్దండ బాహుదండ పరాక్రమంబున నఖండ మహీమండలంబు నేలు మీయండఁ జేరునొంటు సామంతరాజనందనుండనైన నేనేడ? భవదీయ సోదరీరత్నమేడ! కేవలమిది హాస్యాస్పదము.

మద:— కట్టా! ఎంతమాట.

గీ. సకలసద్గుణనిధిమాదు • జనకుఁడనఁగ
నిట్టి హాస్యాస్పదంబుల • నేల వ్రాయు
సంశయింపఁగఁ బనిలేదు • సత్యమిద్ది
తల్పితిని లేఖఁజూచిన • తెల్లమగును! (కమ్మనిచ్చును.)

చంద్ర:— (లేఖందనలోఁ జదువుకొని) అమాత్యపుత్రి రత్నమా!

ధన్యుఁడను. సకలసద్గుణ గరిష్ఠుండగు దుష్టబుద్ధిగారి జామాత ననిపించుకొనుటకన్న నిఁక నేమి కావలయును? అదియుఁగాక

ఆ. పిలిచి పుత్రినీయ • వలదనుటదిగొప్ప
దోషమండ్రు దురిత • దూరులెల్ల
గానశిరమునందుఁ • బూనితి మీయాజ్ఞఁ
బావనుండనైతిఁ • బతితముడిగె!

మద:— (తనలో) మానాయనగారు. "వీనికిప్పు డేవిషయనిమ్ము" అని వ్రాసియున్నారు. కాన, వెంటనే వివాహప్రయత్నములఁ జరుప నియోగించెదగాక. (చంద్రహాసునిచేయిఁ బట్టుకొని) రాజచూడామణీ! లెండు చాలరాత్రియైనది.

(అని యిరువురును నిష్క్రమింతురు.)

(తెర వ్రాలును.)

రంగము:— రాజవీథి.

[ప్రవేశము:— విదూషకుఁడు.]

విదూ:— (పొట్ట సవరించుకొనుచు) ఆహా! పెండ్లియనిన నిదియేపెండ్లి. మదనుఁడు భోజన ప్రియులకు మంచి సంతర్పణములఁ జేసినాఁడు.

సీ. నోటఁబెట్టిన యంత • నురుగలైపోయెడి
బొబ్బట్లు పులిహోర • బూరెలెలమిఁ
జీమంతఁదిన్నచో • జిహ్వాస్వర్గముఁజూచు
కూరలుపచ్చళ్లు • కుతుకమునను
కమ్మతనమునఁ జే • ర్గన్నపప్పును నావు

నేయియుధప్పళాల్ • నేర్పుమీర
వాసనయేతిన • వాంఛఁ గల్పించెడి
యప్పడాల్ వడియాల • నతిముదమున
గీ. వద్దువద్దన్నఁ జేతికిఁ వచ్చినట్లు
వడ్డనలసల్పిపోవఁగ • వదలుటకును
ప్రాణమొప్పక యెటులనో • పదిలగతిని
భోజనముఁ జేసి నాఁడను • పొట్టనిండ!

మాట్లాడుటకు కొంచెమాయాసముగా నున్నది కాని తప్పదు ఎవరితోడ మాట్లాడను? (అనియిటునటుఁజూచి) అదిగో! జయపాలుఁడు వచ్చుచున్నాఁడు

జయ:—ఏమి విదూషకుఁడుగారూ! పెండ్లిజేయించిరా

విదూ:—చేయించకేమి దివ్యముగా—

జయ:—అయితే పెండ్లికొడుకుం జూచినారా? లేదా?

విదూ:—సరి సరి. నేనుచూడకుండఁగనా?

జయ:— ఆయనను గురించి చాల పొగడియున్నారు నిజమా?

విదూ:—ఏమో యేమో ముఖము చంద్రుఁడనియు, కళ్లుతామరరేకులనియు, చేతులేనుగు తొండాలనియు వర్ణించుతారు. కాని, నేను చూచిచెప్పుచున్నాను. మొండిచేటంత ముఖము, పెద్ద గూళిచిప్పలవలె కండ్లు, రోకళ్లవలె పొడుగైన చేతులు ఇంకా—

జయ:—సరి చాలు చాలు. కాని విదూషకుఁడుగారూ! నేనింకొకసంగతి విన్నాను. అదినిజమా!

విదూ:—అదియేమి?

జయ:—కుంతలరాజ పుత్రికనుగూడ యీచంద్రహాసునకే యీయఁదలఁచుకొన్నారని—

విదూ:—(సంతోషముతో) ఏమి? ఏమి?

జయ:—రాజపుత్రికయగు చంపకమాలనుఁ గూడ యీతనికే వివాహము చేయనిశ్చయించుచున్నారని—

విదూ:—(చంకలెగరవేసుకొనుచు) ఓహో! ఆఁ! ఇంకొక పెద్దబూరిముక్క యున్నదన్నమాటే!

(తెరవ్రాలును.)

రంగము:—రాజవీధి;

పరివేశము:—దుష్టబుద్ధి.

దుష్ట:—(తనలో, నలువైపులఁజూచి) ఏమిది? అంతయునునాకుఁ గ్రొత్తగఁ గన్పట్టుచున్నదే! ఏమి యీపచ్చని తోరణములు, యీ విజయధ్వజములు, నీయరఁటికంబములు, నీవీణారవంబులు, నీ మంగళవాద్యములు, ఆశ్చర్య మాశ్చర్యము! ఒకవేళ కుంతలమహీపాలునకుఁ బుత్రుండు జన్మించియుండఁడుకద! అట్లయిన నాప్రయత్నములన్నియు నిష్ప్రయోజనములు. నా కష్టమంతయు నడవిఁగాచిన వెన్నెల. అట్లెన్నటికి జరిగియుండదు. దైవజ్ఞుఁడీ ప్రభునకుఁ బురుషసంతతికలుగదనియే నుడివియుండెను. ఇదియొక వేళవసంతోత్సవమైయుండును. కాని, నామనమేలకో యాందోళనము నందుచున్నది. మాసుతుఁ, డాచంద్రహాసుని వధించియుండెనో, లేదో అతఁడట్లుపొరపడువాఁడుకాఁడు. మదనుఁడనిన సుగుణసదనుఁడు. పృథ్వియంతయు నేలఁజాలిన బుద్ధిశాలి. భవిష్యత్కుంతలమహీపతి. ఆ లోకకంటకుఁడగు చంద్రహాసుని వధింపకుండునా? (ఆలోచించి) ఏమది?

(తెరలో)

జయజయరిపుభీమ • జయరాజసోమ
జయజయ పృథివీశ • జయచంద్రహాస!

దుష్ట:—(కోపముతో) ఓరీ! దుర్మార్గా! రాజవిద్రోహీ! పాపీ! ఇంక నెక్కడి చంద్రహాసుఁడు? ఇంక నెక్కడి జయము! ఎవఁడురా నా ప్రజ్వరిల్లుచున్న కోపాగ్నిపై నాజ్యముఁబోయుచున్న దుష్టబుద్ధి! చంద్రహాసుఁ డింకను సజీవుఁడై యుండినచో,

గీ. సూర్యచంద్రులు గతిఁదప్పి • చూచుఁగాక,
ఫాలనేత్రుఁడు నాకడ్డు • పడునుగాక,
చంద్రహాసుని శిరము నీ • చంద్రహాస
మునకుఁ బలినిచ్చు నీ దుష్ట • బుద్ధియిపుడు. (ఆలించును)

(తెరలో)

జయజయ రణశూర • జయనృపవీర
జయజయ విషయేశ • జయచంద్రహాస!

దుష్ట:—(విచారముతో ఏమి! చంద్రహాసుఁడు విషయేశ్వరుఁడా? హా! పుత్రకా! మదనా! ఎంతయక్రమ మాచరించితివి. నీ వెంతయో ధీమంతుఁడవని యోజించితిని గాని, యిట్టి స్వల్ప విషయములో నీబుద్ధి పెడదారిఁబట్టునని తలంపనైతిని. నీవు కుంతలసింహాసనము నధిష్ఠించి దుష్టశిక్షణమును శిష్టరక్షణమును జేయుదువనుకొంటిని గాని, పామునకుఁ బాలుపోయుదువని యోజింపనైతిని. నీసోదరిని చక్రవర్తికి వివాహముఁజేయ నెంచితిని గాని, నీవా దొండపండును గాకిముక్కునకుఁ గట్టుదువని యోజింపనైతి. నాప్రయత్నములెల్లను బూడిదఁబోసిన పన్నీరుగావించితివి. అరివీరునల్లునిఁ జేసితివి. హా! విషయా!

విషయా! నిన్ను మీయన్న దుఃఖకూపమునం దింపినాఁడు. హా! విషయా! నా ముద్దుతనయా!

(తెర వ్రాలును.)

రంగము:—దుష్టబుద్ధి మందిరము

దుష్టబుద్ధి కూర్చుండి యుండఁగా
మదనుఁడెదుట నిలువఁబడి యుండును.

మద:—తండ్రీ! కోపముపసంహరింపుము! నా తప్పుల క్షమించి నన్ను మన్నింపుము! (అని పాదములపైఁ బడును.)

దుష్ట:—(కాలనదలించుచు) ఛీ! నీముఖమును వీక్షింపరాదు. నీవు పితృద్రోహివి, పాపివి. నాలేఖం గ్రహింపఁజాలక నీవమితవ్యతిరేక మాచరించితివి.

ఉ. కొంచెపుబుద్ధివై యటులఁ • గోకిలవాణినిఁ గూర్మి పెండ్లిగా
వించితివా దరిద్రునకు • విశ్రుతకీర్తినశింప, లేఖనీ
వించుకయైనఁ జూడ కెటు • లోర్తును దుర్భరపౌరుషాగ్నిసక్
వంచనజేసినట్టి కడు • పాపివిగాక సుతుండవాదువే!

మద్వంశ చందనవనమందుఁ గంటకభూజము భంగి జన్మించి యపకీర్తి సంఘటింపఁజేసితివి. ఈ కష్టమంతయు, నీ ద్రోహమంతయు, నీ పాపమంతయు నిన్నుకుంతలసింహాసనము నధిష్ఠింపఁజేయుటకేయని నీ వించుకయైనను యోజింపఁజాలనైతివి. ఛీ! ఛీ!

మద:—జనకా!

గీ. సదయుఁడవుగమ్మి నాయెడ • జనక, నీదు

లేఖయందున్నరీతి నా • లేమనిచ్చి
వానికిని బెండ్లిఁజేసితిఁ • గాని వేఱు
గామ, చూడుము వేయేల? • కరుణనిద్ధి. (అని కమ్మనిచ్చును.)

దుష్ట:—(తనలో, చదువుకొని) ఆహా! కడు విచిత్రముగా నున్నది.

గీ. ఇతఁడు మిత్రుఁడు నీ విప్పు • డిమ్ము విషయ
ననియె యున్నది యీ లేఖ • యందునకట!
కొడుకు నననేల? నాదియె • గొప్పతప్పు
మఱచివ్రాసితిఁ గాఁబోలు • మందమతిని!

అన్నా! చంద్రహాసా! నాశక్తి యెంతవినియోగించినను నీవు మృత్యుముఖమునఁ బడకుంటివి? నా ప్రయత్న మంతయు నింతటిదైనది. నిన్నువిడువను. నీ ప్రేవులం జందెములుగఁ దాల్చినఁగాని నిన్నువిడువను. ముమ్మాటికిని విడువను. (ప్రకాశముగా) కుమారా! మదనా! నీయందిసుమంతయును దోషములేదు. మందమతినై యట్టువ్రాసి యిప్పుడు నిందించుకొనుచుంటిని. నీవింక నేగుము.

మద:—చిత్తము. (నిష్క్రమించును.)

దుష్ట:—(కోపముతోఁ దనలో) ఓరీ! ద్రోహీ! నిన్నెట్టులైన మట్టుపెట్టక నాకన్నులకు నిదురరాదు. నిన్ను ముక్కలుగఁ గోసి భూతములకుఁ బంచిపెట్టెదను. నీచాధమా!

ఉ. అల్లుఁడ వైతివంచునిను • నాదరతన్ గననోరికూర్చి, నా
యిల్లును వజ్రనిర్మితము • యూరటగల్గదు నీదుప్రాణముల్
కొల్లగొనర్చుదాఁక నినుఁ • గోసెదముక్కలుగాఁగ, కుక్కలకౌ
బిల్లలు సంతసంబునను • పీల్చఁగ నీ రుధిరంబు దుర్మతీ!

నా కుమార్తెకు వైధవ్యంబు సంప్రాప్తించినను సంప్రాప్తించుఁగాక! నీ కళేబర మీ ప్రపంచమునశిథిలముఁగాక యు

న్నంతవఱకు నామనమున కూరటగలుగదు. ఇప్పటికి నాచేతిలోఁ జిక్కితివి. ఇంకెందు బోఁగలవు.

—మ. మొదటన్ ఘోరవనాళి నాభటులబల్ • మోసంబుగాఁ బంచి,యా
సతయుండైన కుళిందభూపతిదయన్ • సాధించుటల్ గాదు మా
మదనున్ మోసముజేసి పద్మముఖియా • మత్పుత్రిఁ జేకొంటఁగా
దిదిగో! వచ్చెడు నాదు ఖడ్గమిదె యిం • కందేగెదో దుర్మతీ!

(అని నడువఁబోయి) ఛీ! వీనిని నాచేతులతో వధించుట కాదు. కృత్రిమంబునున నెట్టులైన వీనిని కాళికాలయమునకు బంపించి యచటఁ జంపించెదఁగాక! (అని నిష్క్రమించును.)

(తెర వ్రాలును.)

—:రంగము:- కాళికాలయ సమీపము:—

[ప్రవేశము:- చంద్రహాసుఁడు పూజాద్రవ్యములతో]

చంద్ర:—(తనలో) “అరక్షితం తిష్ఠతి దైవరక్షితం సురక్షితం దైవహతం వినశ్యతి” అని యార్యులునుడివి యున్నరీతిగా, దేహబలముకన్నను, బుద్ధిబలముకన్నను దైవబలంబెక్కుడు. తనకుఁదాను మరణింపయత్నించినను, ఒరులుతన్నుఁ జంపనెంచినను మరణ మకాలమున నెన్నఁడునురాదు.

గీ. కొండపైనుండిభూమినిఁ • గూలుఁగాక
నగ్నిఁబడుఁగాక వారిధి • నడఁగుఁగాక
వనములను దిక్కులేకుండ • వరలుఁగాక
కలుగదెన్నఁడు మరణ మ • కాలమందు!

ఓ దేవా! నీశక్తినివర్ణింప నెవ్వరివశము?- తండ్రీ! నన్నాదిని

కేరళరాజ్యపతనానంతరమున శత్రువీరులబారిఁబడకుండఁ గా
పాడినావు. ఉగ్రారణ్యమధ్యమున ధాత్రీమతల్లిని నన్నును
నాపదలనుండి దాఁటించినావు. తలవరులునన్నంతముఁ గావిం
పయత్నించుచో వారిహృదయాంతరాళముల దయాబీజమం
కురింపఁజేసి నన్ను రక్షించినావు. ఇప్పుడీనవకోమల లతాత
న్వియగు విషయుకరపంకజంబులఁ గ్రహింపఁ జేసినావు. హా!
దేవాధిదేవా! దయాసముద్రా! నతార్తిభంజనా! తండ్రీ!
ఆకసమునకంచును- వసుధకంతమును, జలనిధికిదరియుఁ గాన
వచ్చును గాని నీదయాంభోరాశికిలోఁతుఁ గన నెవ్వరివశము?-
పవనునిరూపమునుఁ గుర్తింపవచ్చును గాని నీచిన్మయవిగ్ర
హమును గననెవ్వరి తరము?- వసంతకోయిలల మనోహర
గానమున నీనామము తరంగిణీతరంగారావంబుల నీ నా
మము మధుపానాసక్త చిత్తమత్తభృంగఝూంకృతుల నీనా
మము ఘనఘనంబుల ఘోరఘుమఘుమారావంబుల నీనా
మము సర్వప్రపంచమును నీనామసంకులము! నీవు సర్వవస్తు
పరిపూర్ణుండవు.

[తెరలో]

బావా! ఆఁగుము! నేనును వచ్చుచున్నాను.

చంద్రి:— [నలుదిశలంజూచి] ఓహో! నాయనుంగు మఱందిమద
నుఁడా?-

మద:— బావా! ఈ వేషమునవచ్చితివేమి?

చంద్రి:— మానాయనగారు కులాచారప్రకారమిది పెండ్లికైదవది-
ముకావునఁ గాళీపూజయొనర్చి రమ్మనినన్నుఁ బంపిరి. కావున
బోవుచున్నాఁడను.

మద:— దానికేమిగాని, పూజనేఁగావించి వచ్చెదను. కుంతలమహీ
పాలుఁడు నిన్నుఁజూడవలెననుచున్నాఁడు. కావున సత్వరమనీ
వాతని దర్శనమునకుఁ బొమ్ము!

చంద్రి:— ఇదియేమిబావా? కుంతలరాజేంద్రుఁ డిదివఱకొకసారి
నన్నుఁగాంచియుండెనే! మఱలనేల?

మద:— మఱలనేలయని ప్రశ్నించుచుంటివా?

ఉ. కుంతలరాజరాజు తన • కూరిమిపుత్త్రిక మేఘవర్ణస
త్కుంతలనబ్జనేత్రి నవ • కోమలపల్లవపాణిఁ జంపకన్
సంతసమంది నీయెడల • సత్వరమిచ్చియుఁ బెండ్లిఁజేసి, యీ
కుంతలరాజ్య భారమునుఁగూడ • నొసంగఁగ నిన్నురమ్మనెన్
కావున, జాగుఁజేయక వెంటనే నీవాతని దర్శనమునకుఁ బొ
మ్ము. కాళీపూజ యొనర్చినేనును వచ్చెదను.

చంద్రి:— మఱఁదీ! హాస్యమాడుచుంటివా?

మ. ధరపైలెక్కకు మిక్కుటైన నృపవే • దండంబులుండంగనా
సరసీజాతవిలోచనన్ సుతనునా • సౌభాగ్యపున్ రాశినె
క్కరణిన్ బెండిలిఁజేయు నాకు మఱఁదీ, • కళ్యాణ మట్లుండ,నీ
గురురాజ్యం బెటులీయునమ్మఁ • దగునాకోపింపఁడావిన్నచో!

మద:— బావా! ఇందు సత్యమెంత మాత్రమునులేదు. పరిహాసమని
యోజించుచుంటివి కాఁబోలును. పుత్రవిహీనుఁడగు కుంతలుఁ
డిప్పుడు పండితమండి తాస్థాన సభామండపమున నిండుకొలు
వున నుండియున్నవాఁడు. ఆతఁడు భావిపరిపాలకుని విషయ
మై వారినిఁ బ్రశ్నింప, కుంతలరాజ్య లక్ష్మికిని చంపకమా
లకుఁ దగినవరుఁడ వీవేయని వారువచించిరి. అందులకై స
త్వరము నిన్నువెంటగొని రమ్మని కుంతలరాజేంద్రుఁడానతి

చ్చి. కావున నీవు వేఁగుదలంపక రాజదర్శనమునకుఁబొమ్ము.

చంద్రి:—మామగారచ్చటలేరా ?-

మద:—లేరు. ఆయన యాలోచనా మందిరముననుండి యున్నారు. ఎవ్వరినటకు రావలదని యాజ్ఞాపించిరి.- నీవిప్పుడాయన దర్శనమునకుఁ బోవలనుపడదు.

చంద్రి:—ఆయనతోడ నీయంశమును దెలియపరుపవలదా?

మద:—వలదు. రాజాజ్ఞకు మాఱులేదు. నీవీ క్షణమ పోవలయును. ఆ పూజా ద్రవ్యముల నిటు తెమ్ము. (అనిపానినందుకొనును)

చంద్రి:—బావా! అట్లయిన—

మద:—ఇఁక నీవేగుము. నేనును వెంటనే వచ్చుచున్నాను.

చంద్రి:—(నిష్క్రమించును.)

మద:—(తనలో) ఆహా ! ఏమి నాభాగ్యము !

గీ. రాజరాజయి మాబావ • రాజ్యమేల
రాజ్ఞియైనాదు సోదరి • రంజిలంగఁ
గన్నులారఁగఁ గాంచుట • కన్న వేఱు
భాగ్యమున్నదె నాకు నీ • వసుధలోన!

నేను ధన్యుఁడను. మాతలిదండ్రులు పుణ్యులు. కానిచో నిట్టి సుగుణరాశి యౌచంద్రహాసుఁడల్లుఁ డేలయగును? పూర్వజన్మమున నాసోదరి యెట్టిభక్తిస్ఫూర్తి యెన్నినదులమున్గెనో, యెందఱినారాధించెనో, యెన్ని వ్రతములఁజేసెనో, యెట్టి తపమాచరించెనోకదా! ఇంక జాగుఁజేయరాదు. పూజయొనర్చి రాజదర్శనమునకుఁబోవలెను. తల్లీ! మహంకాళీ! (నడచుచుండు)

చ. కరుణయొకింతబూని శుభ • కార్యములందునఁ దోడగమ్మయా,
మఱిదిని చంద్రహాసునిల • మానవనాథునిఁ జేయుమమ్మయా

వరగుణసాంద్రియౌ విషయ • పార్థనఁగైకొని రాజ్ఞిఁజేసి, యీ
గురుతరమైన రాజ్యమున • కుశ్ఛనమంత్రియొనర్పఁగదమ్మ !

(నిష్క్రమించును.) కాళీరో

రంగము:—కాళికాలయము

—:o:—

ప్రవేశము:— ఇద్దఱు సూనరులు.

పాట

మొదటివాఁడు:—సంపాలి యిర్యేల చంద్రహాసుని దివి
కంపాలి యిర్యేలో రన్నోరియన్న

రెండవవాఁడు:— వత్తాడు నమ్మోరివాలయంలోకి
సత్తాఁడు నాసేత సర్గంమెల్తాడు

మొదటివాఁడు:—అడుగుపెట్టిందేర తడవంచు ఆణ్ణి
కడతేర్చాలోరన్న కత్తియేటునకు

రెండవవాఁడు:—సంచుల్తోనేసొమ్ము సంపాదించాల
పంచుకోవాలోరి మనయిద్దరమును.

మొద:(గుడిలోకిఁబోయి చూచి) ఒరే! అన్నా ! గుళ్లోసీకటంధకారం లాగుంది. ఆడుమనక్కనపడ్డు. మనం ఆడికక్కనపడంరా! దాక్కుందాం!

రెండ:—మాబాగుందిరా తమ్ముఁడూ! ఆడొచ్చేయేలయింది

(యిద్దఱు గుడిలో దాఁగికొందురు)

(మదనుఁడు ప్రవేశించును)

మద:—ఆలయము సమీపించితిని. వేగమా కాళికాంబను దర్శిం

చి పూజయొనర్చి, చంద్రహాసుని పట్టాభిషేకమహోత్సవము జూడఁబోయెదఁగాక! (అని లోపలప్రవేశించును. సూనరులు శిరమును ఖండింతురు) హా! నేలఁబడును

(తెరవ్రాలును)

[రంగము:— దుష్టబుద్ధిమందిరము]

దుష్ట:—(తనలో) చంద్రహాసునిబాధ యీనాఁటితో నంతమొందగలదు. కంటిలోనినలుసు కైవడి పాదరక్షలోని వృశ్చికమట్టల, శయ్యయందలి కృష్ణసర్పములాగు నాప్రయత్నముల కడ్డువచ్చి నాకన్నులకు యమదూతవలెఁ గాన్పించెడి పాపికి నేఁటి కాయువుచెల్లినది. వాఁడు నాకోపజ్వాలల కిన్నాళ్ల కాహుతియయ్యెను. మన్మానసాంబుధీకల్లోలము లింతటితో నడఁగెను. ఇంక సందియంబు లేదు. వానినిఁ జంపఁబంపిన సూనరులేలకో యింకను వచ్చియుండలేదు. (ఇటునటుఁజూచి) అదిగో! వచ్చుచున్నారు:

సూన:—దండాలు బాబయ్యా దండాలు!

దుష్ట:—(ఆతురతతో) ఏమిచేసుకొని వచ్చితిరి?

సూన:—మీ యాజ్ఞప్రకారం అప్పుడే ఒక్క కత్తేటుకు సంపేసేం బాబయ్యా! సూడండి మా సేతుల రగతం (అని కత్తులను చేతులనుఁ జూపుచున్నారు.)

దుష్ట:—(సంతోషముతో) మేలు! సూనరులారా! మేలు! మంచి పనిఁగావించిరి. మీ కేమి యిచ్చినను ఋణముతీరదు. వివాహ దగిన బహుమాన మాచరించెద నీనాఁటికిఁ బొండు:

సూన:—సిత్తం బాబయ్యా! (నిష్క్రమింతురు.)

దుష్ట:—(తనలో) ఓరీ! చంద్రహాసా!

ఉ. చచ్చితివోరి క్రూరమతి • సజ్జనదూర మదాంధకార. నా
యచ్చలమందుఁగూలి యెటు • లజ్జఁ గదల్పఁగ జాలువాఁడ, నీ
మచ్చముమాసె నీభువిని • మచ్చునకైనను లేదురోరి, నా
యచ్చలమాపఁజాలుటకు • నం బుజపీఠికినైన శక్యమే!

ఓరీ! చంద్రహాస ఛండాలహంతకా! నీ మాయలన్నియు నింతటితో నంతమొందినవి. నీచర్యలన్నియు నింతటితో ముగిసినవి. నీచందనావతి రాజ్యపదవియుఁ గుంతలమహీతలసార్వభౌమత్వమును నీనాఁటితో ధ్వంసమైనవి. నీ భువనైకసుందరకాయ మీనాటికి నేలఁగలసినది. నీ శరీరాంతర్గత పంచప్రాణులును వాయువునమిళితమైనది. ఈనాఁటికి పంచమహాపాతకాలవాలమగు నీవదనమండలము నీ తనువును విడిచిపోయినది. మన్నీల జయించిన నీశౌర్యము మాసిపోయినది. (తలపంకించి) నాయాలోచనమున కంతముఁగల్గించుటకు నీతరమా? ఇఁక నా కుమారుండగు మదనుఁడు కుంతల సింహాసనము నధిష్ఠించుటకు నిస్సంశయము. ముమ్మాటికిని నిస్సందేహము. (మదను నుద్దేశించి) కుమారా! మదనా! నీవింక కుంతలమహీపాలుఁడవు. సల్లలితలతాతనియను చంపక నీరాణి.

గీ. స్వర్ణనవరత్న నిర్మి • తాస్థానపీఠి
నిన్నుఁ గూర్చుండఁబెట్టెద • నిక్కమమ్మ
మదన! భువిసర్వసద్గుణ • సదన! యిదియె
యవనియాకసములు చంద్ర • హారులుసాక్షి!

(కొంచె మాగి) నేనికఁబోయి యాచంద్రహాస పాపిశవము
ను గన్నులార వీక్షించి యొకసారి వానిశిరమును నా వామ
పదంబునం దన్నినఁగాని మన్మానసాంబుధి బడబాగ్నిహో
త్రము శాంతివహింపదు. కల్లోలములుడగవు. కోపజ్వాలల
నుండి మేనుపశమితముఁగాదు. నేనిదే పోయెదను. (నిష్క్రమించును.)

(తెర వ్రాలును.)

రంగము:—కాళికాలయము

—:0:—

దుష్టబుద్ధి రౌద్రముతో
ప్రవేశించును. కొంచెము చీకటి.

దుష్ట:—(ఎదుటి శవమునుఁజూచి) ఓరీ! పాపీ! చచ్చితివా! (కాలి
తోఁ దన్నును.)

సీ. అలనాఁడు నానూన • రులమోసపుచ్చిన
బుద్ధి యంతయుఁగాలి • పోయెనటర!
చందనావతి కేగి • సార్వభౌమునిదయ
సాధించు నీనేర్పు • సమసెనటర!
మదనుని వంచించి • మత్సుతఁబెండ్లాడు
కౌశలంబదిగంగఁ • గలసెనటర!
మన్నిలరణభూమి • మర్దించినట్టి నీ
శౌర్యధైర్యంబులు • చచ్చెనటర!
గీ. ఓరి! గోముఖవ్యాఘ్రింబ! • యోరి పాపి!
క్రూర! దుశ్శీల! దుర్మార్గ! • కుటిల! కులట!
భగ్నభుజవీర్య! యోద్రోహి! • వసుధవిడి
యరిగి తేయమునందర్శ • నాభిలాష!

ఇంకను మహిషవాహనుని సందర్శనమైనదా లేదా! ఈకాల
మున జ్యోతిష్కులఁట. భవిష్యత్సగతియఁట. ఓరీ! పాపీ!
ఇప్పుడీ విచ్చటనున్నచో వీనికి సహాయముగ నిన్నును య
మసదనమున కంపియుందును. నాయాలోచనమున కంతముఁ
గల్గించి మనమునుఁ గలతఁబెట్టిన దుష్కర్ముఁడవు. పండితాధ
ముఁడవు. నీనాలుక వేయి చీలికలఁ జేసినను పాపములేదు.
వీఁడింకనుఁ గదలుచున్నటు లున్నాఁడు. (అని చూచి) లేదు.
లేదు. ఇదిగో! శరీరనుండి శిరము వేఱుచేయఁబడినది. రక్తసి
క్తమై యుంట నాకేమియు సరిగ గోచరించుటలేదు. (అని
బాగుగఁ బరిశీలించి దుఃఖాశ్చర్యంబుల) హా! హా! హా!
కుమారా! మదనా! (అని మూర్ఛిల్లి కొంతవడికి లేచి)

శా. హా! కంజాతవిశాలనేత్ర! సుకృతీ! హా! • సద్గుణాంభోనిధీ!
హా! కారుణ్యయశోవిశాల! కొడుకా! • హా! నిష్కళంకాననా!
హా! కందర్పసమానమోహన శరీ • రా! ధైర్యశౌర్యోదయా
హా! కాళీపదపద్మయుగ్మమున • నర్పించితే ప్రాణముల్
హా తండ్రీ! పుత్రికా!

చ. అనసమహంస తూలికల • యందుఁబరుండగ నొచ్చునట్టినీ
తనువు మహోగ్రగండశిల • తల్పములందున ఘోరనిద్రఁజెం
దినదియె పూర్ణచంద్రనిభ • దివ్యముఖంబది రక్తవాహినిన్
మునిఁగెనె సజ్జనావనవి • భూషితసద్గుణసాంద్ర పుత్రకా!

హా! నాముద్దులమూటా! రతనాలపేటీ! నాయనా పుత్రశో
కమునుఁ గల్పించితివా! నీకే సప్తసముద్రముద్రిత మహీచ
క్రంబుఁ బట్టాభిషేకంబుఁ జేయనెంచితిని, కాని, యింతలో
నాకడుపునఁ జిచ్చు పెట్టుదువని యోజింపనైతి నాకొక్కలెల్ల

లుని కర్కశములఁజేసితివి నాయూహలెల్లను నిష్ప్రయోజనము లఁజేసివైచితివి. నాసంతసమంతయు సాగరములపాలుఁజేసితివి. హా! తండ్రీ! ఇది వజ్రనీల ప్రవాళగోమేధిక పుష్యరాగాదిన వరత్నస్థగిత స్వర్ణకిరీటమును ధరింపనెంచిన శిరమా! (అని ముద్దిడుకొనును) ఇవి కుంతలసార్వభౌముని పుత్త్రికారత్నమగు చంపక గరపంకజములగ్రహింపనెంచిన హస్తములా! (అని కన్నుల నద్దుకొనును) హా! నేనెట్లోర్వఁగలను? నాపైకోపగించితివా పుత్త్రకా? నిన్నువీడి నేనెట్లు లీభువిప్రాణములఁబట్టి యుందును? నిన్నుఁజూచిన నాకడుపు చెరువగుచున్నది. "పాపీచిరాయుః సుకృతీగతాయుః" తండ్రీ! వీఁడుపాపి గాన నీమరణమును కన్నులారవీక్షించి బ్రహ్మకల్పాంతము వఱకును బ్రదుక నుద్యమించుచున్నవాఁడు. నీవు పుణ్యుఁడవుగాన శిశుప్రాయములో మరణమాసన్నమై యీపాపభూయిష్ఠమగు ప్రపంచమును జననీజనకులను వీడి దివికేగితివి కుమారా! నా మానసము పొరలి పొరలివచ్చు దుఃఖతరంగములచేఁ గొట్టుకొని పోవుచున్నది. హా! నీమరణవార్త నంతఃపురకాంతలకెట్లు తెల్పఁగలనురా తండ్రీ! ఓసమస్తదేవసిద్ధగణంబులారా! నాకుమారుని బ్రతికింపరా? నాకుఁబుత్త్రభిక్షఁ గల్పింపరా! (కొంచెముసేపాగి) నాయానా! (కోపముతో) ఇంకొకవార్త నిన్నుఁ జంపించుటకుఁ గారణభూతుఁడైన యాచంద్రహాసుని మచ్చంద్రహాసని హతినంతమొనరించెదను. వానిప్రేవులఁదోడి జందెములుగఁ దాల్చెదను రక్తమును పానముఁజేసెదను. నరికెద పొడిచెద- కోసెద- కాల్చెద- భూస్థాపనముఁ జేసెద వానిపాపనామాక్షరము లీప్రపంచమున భస్మీపటలమగుఁగావించెద (అని లేవఁబోయి శాంతించి) హా! కొడుకా! నీతనువును విడిచునే నెట్లుపోఁగలను? హా! పట్టీ! నీపాలిటిమృత్యువై యాచంద్రహాసపాపి యెక్కడదాపురమైనాఁడురా! ఇంతకును నాదురాశకారణము.- ఇంకను చండహాసుని నిందింపనేటికి? "హరిణాపిహరేణాపిబ్రహ్మణాపిసురైరపి। లలాటలిఖితారేఖా పరిమార్ష్టుంనశక్యతే".- అతనికి మహారాజగు యోగ్యతయు నీకిట్టి యకాలమృత్యుయోగ్యతయుఁ గలదుకాబోలును.- కుమారా! ఒకసారి కడసారి యాలింగనమిమ్ము (అని శవమును కౌగలించుకొని) హా!—

సీ. కొడుకా! యటంచును • కూర్మినెవ్వనిఁబిల్తు
జిహ్వ! నీవిఁక వేయి • చీల్కలగుము.
భువనైకసుందర • మూర్తినిఁ గనరింక
కన్నులారా! మీరుఁ • గాలిపొండు
మంజులాలాపుని • మాటల వినరింక
వీనులారా! నన్ను • విడచిపొండు
ఘనసద్గుణాంబుధిఁ • గౌఁగిలింపఁగలేవు
కాయమా! నీవు భ • గ్నంబుఁగమ్మ.

గీ. సప్తసాగర నీరంబు • సరగఁదెచ్చి
తనయునకుఁ జంపకనుఁగూర్చి • తనివితీర
రాజ్యమభిషేకమునుఁ జేయ • రాని తుచ్ఛ
హస్తయుగ్మమ! ద్విజులకా . హారమగుము!

(కొంచెముసేపూరకుండి) ఛీ! కుమారుఁడులేని యీతుచ్ఛ జీవనము నాకేల? ఈభోగమేల? భాగ్యమేల? వలదు. వలదు. పరరాజ్యాపహరణము! పరహింసాపరత్వము! ఘోరము క్రూరము ద్రోహము. సహింపఁజాల సహింపఁజాల. పాపము పశమించుగాక! భూభారముక్షీణించుఁగాక! అంబా!

చ్చినది. (అని కత్తిని చే ధరించి) నేనిఁక జీవింప నిశ్చయించుకొనలేదు. తనయుఁడే యిహమ్మును దనయుఁడే పరము, సర్వము దనయుఁడేయనియెంచి, యిట్టి సద్గుణరాశిని, సుగుణానందజలధిని పిడిభువినెవ్వనికై ప్రాణంబులఁబట్టి యుందును? ఈప్రార్థన మాలింపుము!

గీ. పరులహింసించి యొరురాజ్య • పదవిఁగొనఁగ
యత్నముల సల్పినట్టి యా • యలఘుపాప
ముడుగుఁగావుత ప్రజయు స • ద్బుద్ధిఁగల్గి
మేటియశమంది యిద్ధర • మెలఁగుగాత!

తల్లీ! క్రూరుఁడను దుర్మార్గుఁడను, దుశ్శీలుఁడను, పాపిని, నీచాధముఁడను, పరహింసాపరుఁడను, పరరాజ్యాపహరణోత్సాహ చిత్తుఁడను, నరాకృతిఁదాల్చిన ఘోరరాక్షసుఁడను. హా! కాళీ! నాపాపముల క్షమించి నాకు మోక్షముఁ బ్రాపింపఁజేయుము. కుమారా! తండ్రీ! మదనా! నేనును వచ్చుచున్నాను. ఆగుము ఆగుము. (అని పొడుచుకొని పడిపోవును)

చంద్రః—(ప్రవేశించి) మామఱఁదియగు మదనుఁడిచ్చటనే నిర్హేతుకముగ శత్రులచే మృతినొందెనని వినియున్నాను. అదియే కాఁబోలు నాతనిశవము! హా! బావా! మదనా! నీకెట్టిగతి సంభవించినది. హా! మదనా!

సీ. మిత్రుండవై మాదు • మెప్పునొందితి కాని
మిత్రుండవైకాల్చి • మెలఁగవైతి
ఘనుఁడవై సత్కీర్తిఁ • గాంచి యుంటివి కాని
ఘనుఁడవై గర్జింపఁ • గడఁగవైతి
హరివోలె మంత్రుల • యందు నిల్చితిగాని
హరివోలె మమ్ములఁ • గరువవైతి

గోవువై నవ్వుచుఁ • గూర్మివెల్గితిగాని
గోవువై గొంతులఁ • గోయవైతి.

గీ. అర్థివోలెను ధర్మ • మాచరించితి కాని
యర్థివోలెను నొరుల • నడుగవైతి
సత్యమూర్తివి మఱి • సద్గుణంపునిధివి
మదన! నడచితె సుర • సదనమునకు?

హా! బావా! మీతండ్రివ్రాసిన లేఖంగని మఱఁదినగుదునని నాపైఁ జూపిన ప్రేమకు భక్తికి విశ్వాసమునకును ఋణముఁదీరకమున్నే చనినాఁడవా? నీసోదరిరాజ్ఞియగునని పొంగిపొరలి నేనుచక్రవర్తియగుదునని మితిలేని సంతసమంది తుదకేదియుఁ గన్నులఁగాంచకుండఁగ స్వర్గవైభవమునుఁ జూడనేఁడరిగినాఁడవా? కుంతలరాజపుత్రిని నాకొసఁగుఁదురను యానందముచే మైమఱచి యిచ్చిన యాలింగనమెన్ని జన్మములకైనను మఱుపునకురాదు. బావా! మాటాడవా! (ఇంచుక నేపూరకుండి మామశవముంగని ఆశ్చర్యముతో) హా! మామా! నీవును దివికేగినాఁడవా? మిమ్ముల నందఱిఁవీడి నేనెట్లు జీవింపఁగలను? హా! మామా!

శా. మామా! పావనవంశసోమ గుణధా • మా! శత్రుసంత్రాసదీక్షామా సర్వజనాభిరామ! విలస • ద్ధీస్తోమ! కామా! కృపా!
శ్యామాంతర్గతగండ శైలములపై • నత్యంత మాఘోర, నిద్రామార్గంబునఁ జిక్కినట్టి సుతుఁజే • రన్ బోయితేచూడఁగన్!

హా! మామా! ఈ యకాలమృత్యువు మీకెట్లు తటస్థమాయెనది? మీమరణములకుఁ గారణభూతుఁడను నేను, మిమ్ములేని యీ రాజ్యవైభవము నాకేల? నేనును మీతోడ వచ్చుచున్నాను. హాకాళికాంబా! జగజ్జననీ!

దండకము.

శ్రీకాళీకాత్యాయనీ! యంబ! నారాయణీ! భక్తరక్షాపరాయ
ణీ! మాత! లోకేశ్వరీ! తారకామార్గముంజూప్ప, శ్రీకాం
తుఁడే నీదుసమ్మోహనము, పేర్పుష్పగుచ్ఛంబులే నీదు పాదం
బుల్, యీదిక్కులన్ నాల్గునీవాహనంబుల్, భూమినీపీఠమో దేవి
విశ్వాకృతీ! ఘోరమౌకామమున్ జంపియున్ గ్రోధమున్
గాల్చియున్ లోభమున్ జీల్చియున్ మోహమున్ ద్రెళ్చి
యున్ మత్తతన్ మాడ్చి మాత్సర్యమున్ భగ్నమున్ జేసి యీ
పృథ్విఁగాపాడవే! నన్ను రక్షింపవే! తల్లి యెల్లప్పుడున్ చి
త్తఫుల్లాంబుజంబందునన్ నిన్ను నేనిల్పి ప్రార్థించెదన్ వేడెదన్
గొల్చెదన్ మాతరో! నీదుదాసానుదాసుండనేమూఢుఁడన్
క్రూరుఁడన్ పాపినేరీతి సంసారదుఃఖాంబుధిన్ దాటఁగాఁజేయు
దో, మోక్షమున్ జేర్తువో, వీరినేరీతిజీవింపఁగాజేయుదో త
ల్లి, యీభారమెట్లోర్తువో, యంబ! యుగ్రాటవిన్ వీరులై
ధీరులై క్రూరులై ఘోరఖడ్గంబులన్ దాల్చినన్ జంపఁగాను
న్న యీసూనరుల్ నీదయంగాదెనన్ వీడినారల్ల పద్మాత్ము
లన్ రాజ్యమున్ గూర్చి నావీవకావే! మహాంకాళి! భక్తాళి
కిన్ బెన్నిధానంబ! నావారిరక్షించి నాకల్లస్వర్గంబుఁ బ్రాపిం
పఁగాఁ జేయుమోతల్లియంబా! నమస్తే! నమస్తే! నమః।
(అనిఖడ్గముచేఁ బొడుచుకొనఁబోవును.)

కాళి:—(ప్రసన్నయై) వత్సా! ఆగుము. ఆగుము. నీధైర్యసాహసౌ
దార్యములకు మెచ్చితిని. భక్తికి సంతసించితిని. నిజముగ
వు పృథ్వికలంకారమవు. ఏదియేని వరముఁ గోరుకొమ్ము
యిచ్చెద.

చంద్ర:—(సంతోషముతో చేతులజోడించి) తల్లీ! జగజ్జననీ! నీది
వ్యమంగళ విగ్రహముగనుట నాపాపములెల్లను పటాపం
చలైపోయినవి. నీపాదధూళి సోకుటచే నామేను పావనమైన
ది- నాకువేఱొండువరంబేల?

కాళి:—పుత్రకా! అట్లుగాదు. కోరుకొనుము.

చంద్ర:—అంబా! అట్లందువేని నాకైతమ ప్రాణములం గోల్పో
యిన నామామయు మఱఁదియు జీవించునట్లనుగ్రహింపుము
(అని పాదములపైఁబడును)

కాళి:—తథాస్తు. (అంతర్ధానమగును)

(దుష్టబుద్ధియు మదనుఁడును బునర్జీవులై లేచుచున్నారు.)

దుష్ట!-(లేచి) ఆహా! చాలరాత్రికావచ్చినది. (ఎదుటచంద్రహాసు
నిఁ మదనునిఁగాంచి) హా! చంద్రహాసా! హామదనా! (అని
వారనిరువురనుఁ గౌఁగిలించుకొనును)

మద:—బావా! చంపకమాలంబెండ్లియాడి కుంతలనుహీంతల నాథుఁ
డవైతివా? (అని కౌఁగిలించుకొనును)

చంద్ర:—మఱఁదీ! ఇదియంతయు మామగారిదయయు నీద
యును.

దుష్ట:—నాతప్పులఁ క్షమించి నన్ను మన్నింపుము. (అని పాదముల
పైఁబడఁబోవును)

చంద్ర:—(వారించి) మామగారూ! మీకిదితగునే! నాబాహుగో
ప మీరిట్లు నాకు నమస్కరింపఁజెల్లునే!

దుష్ట:—కపాలినిమాయాయని పిలుచుటచే నిష్కళంకుఁడగు నీకుత్రికి
గళంకము సంభవించును. నీవు సద్గుణసముద్రుఁడవు, పావను

డవు, అనఘుఁడవు, సంతతఖ్యాత చరిత్రుఁడవు, పూజ్యుఁడవు నిన్నంత మొందింప ఘోరారణ్యమధ్యమునకుఁ జంపఁబంపిన పాపివీఁడు; నీకు విషమునిమ్మని వ్రాసినద్రోహివీఁడు; నిన్నుఁ గాళికాలయమునకుఁ బూజయనునెపంబునఁ జంపఁబంపిన దుర్మార్గుఁడువీఁడు; నాకుమారుని మదనుని కుంతలసింహాసము నధిష్ఠింపఁజేయుటకై యిన్ని క్రూరకార్యము లొనరించితిని నిన్ను హింసించితిని. అట్టినీచునకిప్పుడు నీవుప్రాణదానమొనర్చితివి. ఇంకనీపాద—

చంద్ర:—మామగారూ! మీరునాకుఁ బితృతుల్యులు. మీరిట్లనుట భావ్యముకాదు. మీకోర్కెఁదీర్చుటయేనా కావశ్యక కర్తవ్యము. ఈకుంతలరాజ్యము మామఱఁదియగు మదనునిది. లెండు అట్లొనర్పుఁడు.

మద:—బావా! అట్లుకాదు ఎందువలన నందువా?

ఉ. ఎవ్వఁడుసద్గుణాకరుఁడొ • యీశ్వర నామసుధారసంబునిం
కెవ్వఁడు గ్రోలువాఁడొ ప్రజ • లెవ్వనికీర్తి నుతింపుచుందురో
యెవ్వఁడు ధర్మవర్తనుఁడొ • యిద్ధశరీరుఁడు లోకపావనుం
డెవ్వఁడొ వాఁడె యీపృథివి • నేలుత రాజయశోవిశాలుఁడై!

(అని చంద్రహాసుం జూపును)

దుష్ట:—తథాస్తు! కుమారా! అట్టివాఁడీ పావనమూర్తియగు చంద్రహాసుఁడే! నీకును నాకునుఁ బ్రాణదానమొనర్చిన దయాంభోనిధి (చంద్రహాసుని వైపుతిరిగి) రాజనందనా! ఈరాజ్యమును నీవేయేలుము.

చంద్ర:—అట్లుగాదు మామగారూ! అట్టివాఁడు మీకుమారుఁడగు మదనుఁడే!

దుష్ట:—(చిఱునవ్వునవ్వి) నాకుమారుఁడా? ఎట్లగును?

గీ. ద్రోహియును పాపినీచుఁడై • దుష్టబుద్ధి
తనయుఁడేరీతి సుజనుండు • ధర్మబుద్ధి
దురితరహితుండుఁ గల్మష • దూరుఁడగును
విత్తనంబొక్కటియుఁ జెట్టు • వేఱునగునె!

కావున, సర్వరాజ్యాధిపత్యమునకును దగినవాఁడవునీవే! మదనుఁడు నీమంత్రియై యెల్లప్పుడును నీపాదసేవఁ జేయుచుండును—అట్లొనర్పుఁడు. నీకుఁబునః పట్టాభిషేక మొనరింపవలెనని కుతూహలముగా నున్నది. అదియైనచో, నిఁకనాకుఁ బ్రపంచముతోడ సంబంధము వదలును. నాఘోరపాప వినాశనార్థమై యీశ్వరుఁగూర్చి తపమాచరింపఁ బోయెదను.

మద:—బావా! అట్లుకానిమ్ము. అదియే నాకానందము

చంద్ర:—భవదీయాజ్ఞకు బద్ధుఁడను.

దుష్ట:—మదనా! నీవుసత్వరముపోయి, యీశుభమును వీటఁజాటింప నియమింపుము. రేపుదయముననే పునః పట్టాభిషేక మహోత్సవమును జరుపనియమించితిమి.

మద:—చిత్తము. (నిష్క్రమించును)

దుష్ట:—ధన్యోఽస్మి! చక్రవర్తియగు నిన్నల్లునిగాఁ బడయుటచే ధన్యుఁడను—లోకమున నేనొక్కరుండనే ధన్యుఁడను. చంద్రహాసా! చాల వేళయైనది. పోదమా!

(ఇరువురు నిష్క్రమింతురు)

పట్టాభిషేక మందిరము.

[దుష్టబుద్ధియు మదనుఁడు చంద్రహాసుఁడు కుంతలుఁడు మఱి కొందఱు జనులును నిలిచియుండఁగా తెరయెత్తఁబడును]

దుష్ట—చంద్రహాసా! చక్రవర్తి భాగ్యవశంబున నీవాయనకల్లుఁడవై చక్రవర్తివైతివి. నాకుమార్తె నోముఫలంబున నామెకు భర్తవై చతుస్సముద్రముద్రిత మహీతల నాథుఁడవైతివి. నాకింకేమి కావలయును? నీదయవలనఁ గల్గినప్రసజ్జన్మము సార్థకమైనది. ఈసింహాసనము నధిష్ఠింపుము. ప్రజలబిడ్డలభాతిఁ గనుచు నాచంద్రార్కముసుఖివై రాజ్యమునుఁ బాలింపుము.

చంద్ర:—(అచ్చటివారికి నమస్కరించి)

చ. నడవడియందుధర్మమును • న్యాయమెఱింగెడిబుద్ధిజాలియున్
బుడమిని శత్రువీరతతిఁ • బోరనడంచెడి శౌర్యధైర్యముల్
కొడుకుల యట్లనీప్రజలఁ • గూరిమినేలెడిశక్తి రక్తియున్
దడయక నాకొసంగఁగదె దాశ • రథీ! గుణవారిధీ! సుధీ!

ధర్మముఁ దప్పకుండ, న్యాయము చెడకుండ, దుష్టశిక్షణమును శిష్టరక్షణముఁజేయుచు, ప్రజలనాబిడ్డలకైవడిఁ గాంచుచు నీభూవలయమును దైవసాక్షిగాఁ బాలించెదను. (అని సింహాసనము నధిష్ఠించును)

(తెరలో మంగళవాద్యములు)

దుష్ట:—(కిరీటమును చంద్రహాసుని శిరమ్ముపైనుంచును)

చంద్ర:—మామగారూ! ఇంకేమికావలయును?

దుష్ట:—చంద్రహాసచక్రవర్తీ! ఇఁకనేమి కావలయును? అయిన నిట్లనుఁగాక!

సీ. శ్రీయుసంపదయశ • శ్రీయుఁజెల్వంబును
భక్తిగల్గి ప్రజలు • వరలుఁగాత!
కామరోషవిలోభ కలు • షంబులఁడుగంటి
యిలధర్మసత్యముల్ • నిలుచుఁగాత!
భర్తృభార్యా సుత • బంధువియోగముల్
కల్లయైసుఖము వ • ర్ధిల్లుగాత?
జ్ఞాతివైరంబు ప్ర • జ్ఞాసాంద్రవైరంబు
మతవైరమును రూపు • మాయుఁగాత!
గీ. ప్రభువుధర్మబుద్ధి • ప్రజలబిడ్డలభాతిఁ
గనుచునేలుఁగాత • కలుషముడిగి,
నెలకునాల్గు వర్ష • ములునేలఁబడుఁగాత!
ఫలితమొసఁగుఁగాత? • వసుధమిగుల!

(అందఱును లేచి మంగళముఁ బాడుదురు. తెరవ్రాలును.)

గద్యము.

ఇది శ్రీసీతారామ కరుణాకటాక్ష వీక్షణానులబ్ధ కవితావిచిత్ర శ్రీవత్ససగోత్రపవిత్ర అప్పలవంశాంబుధి చంద్ర వేంకటశర్మణః పుత్రవీరవేంకట జోగయార్య ప్రణీతంబైన లలితచంద్రహాసనాటకము నందు తృతీయాంకంబు సర్వంబును.

సమాప్తము.

ఓంతత్సత్.

ఆల్బర్టు పవర్ ప్రింటింగ్ వర్క్సు సూర్యారావుపేట, కాకినాడ.

శ్రీ

— లలిత చంద్రహాసనాటకము —

అనుబంధము.

(1) ప్రార్థన.

శ్రీధర ధరణీవర చిన్మయ ఫణిశయనా!
వికసిత జలజానయనా॥శ్రీ॥
(1) ఘనఘనశ్యామా మునినుతపాదా!

వనజధరాహారి వందితమఘవా!
అరయనిన్ను మది నారాధింతుము
కరుణాకరమము గావవెదయతో॥ శ్రీ॥

(2) ప్రార్థన.

శ్రీమనోహర, వంద్యానుగుణాలంకారశుభాంగా॥
(1) నీలవర్ణఘన వక్షహారుతర కంజనేత్రశుభ గాత్రపాత్రయో
సూత్రధారకా విశ్వరూపకా చిన్మయప్రతాప జగద్రక్షకా॥శ్రీ
(2) జలజాతాసన వాసవాదిసుర పూజ్యప్రణుతయో కరుణాసాంద్రా,

ముగుణసాంద్ర భానాథచంద్రరూపా ఫణేంద్రమృదుతరతల్పా
కల్పా॥ శ్రీ

ఆ॥ శ్రీవిష్ణుజిష్ణురో చిష్ణుకృష్ణయో సహిష్ణు పావనమంగ
ళహృదయా! మురహార వరకరివరదా సురుచిర శా
స్తుభభాష్ణు కామితవరదా॥ శ్రీ

దుష్ట—(3)

ఈడిరేభకు నేడుందగ చండిమైచెదర
(1) చిన్నిపామటంచు దలంపఁజేయు హానిఁగనఁగపిదప
జాగ్రత్తోభయంనాస్తి సందియమేలా॥ ఈ॥
(2) మంత్రియిటులఁజేసెననుచు మతిమతిప్రజద్మారుఁగాక
తంత్రమెంచివీని జమునిదర్శనమునకంపించెద॥ ఈ॥

బాల—(4)

కట్టా! యిదేమిమాయ నేనెటుకాంతారముఁ జొచ్చితిఁ
కాంతారముఁజొచ్చి కన్నుమూసితిఁ॥ కట్టా॥
(1) అమాత్యమందిరంబునందుండ నెవ్వారునన్ దెచ్చిరో
యెవ్వారునన్ దెచ్చి యెటకేగిరో॥ కట్టా॥
(2) పల్కంగఁజొచ్చె శారికల్ భూజముల్ మిన్ను ముట్టంగఁడుఁ
మిన్నుముట్టె ధైర్యమొక్కఁ సున్నఁజుట్టెడిఁ॥ కట్టా॥

బాల—(5)

ననుఁజంపక విడువుఁడయ్యలారా!
(1) శరణనిమీపాదములకు సాగిలఁబడి మ్రొక్కువాఁడఁ
గరుణఁజూచి కావరయ్య కలుషముడిగి బ్రోవరయ్య॥ నను॥
(2) దిక్కులేనివాడనాకు దిక్కుమీరెసుంపుడలఁప
సుక్కునమీతసయుపగిది మసలుకొనెవ మనవివినుఁడు॥నను॥
(3) దుష్టబుద్ధికాలవులకు ద్రోహమేమిచేసినాఁడ
నిక్కువమ్మునమ్ముఁడేను నిర్దోషుడముఖ్యాటికి॥ నను॥

తలవరు—(6)

నినుఁజంపక విడువ మోరికుఱ్ఱా!
(1) నేరముండనిమ్ములేక నిర్దోషుఁడవైనగమ్ము
ప్రభునియాజ్ఞపాలింపక వలనుపడదు మువ్వాటికి॥ నిను॥

బాల—(7)

అయ్యలారా! నామనవివినుఁడయ్యా నిర్దోషుఁడఁ గావరయ్యా!

(1) అయ్యా! దీనుఁడనేనయ్యా! దిక్కెవరులేరయ్యా! కరుణించి
బ్రోవరయ్యా! సుకృతంబుఁ మీకుండుఁ శరణంటిఁ
దయఁజూడఁ॥ అయ్య॥

బాల—(8)

కరుణాకర నన్నుఁ గావవేరా!

(1) పరమాత్మా శరణంటిని భరియింపఁగఁ జాలఁబోను
సరగునరక్షింపవయ్యా సరసిజాక్ష రాఁగదయ్యా॥ కరు॥

(2) క్రూరజంతుసంయుతమగు ఘోరవిపినమధ్యమందు
ఉంచిబోవ యెట్టినేరవంతుఁడ నెంచిగింపవయ్యా॥ కరు॥

విష—([illegible])

అహాహా యేమి యీ యంగసౌష్ఠవమదెన్న
కంతవసంత జయంతులను గెలిసేయు॥

(1) చంద్రునిగేరును సరసిజనేత్రుని మోము, వేదండ
తుండనిభమువీనిసు బాహుయుగము॥ అహ॥

(2) మన్మథునాస్థానమధ్య పీఠికనుఁబోలు
వజ్రపంజరముగేరు వక్షమెన్న నయసుమిన్న॥ అహ॥

విష—(10) (అఘరహితా యోసాధువర్యా, వలె)

ఈసుకుమారునీ, మారశరీరునీ, కౌఁగిలిఁజేర్పనీ
కాయమదేలా?॥ ఈ॥
పంకజనేత్రుని కంఠముఁగరంబున, పట్టియధరమీయనట్టి
మోవదేల? అంతటి భాగ్యంబబ్బునే
ఆరయనీతనిగూడి సుఖించుకోర్కెల్॥

విష—(11)

నీకిదితగునే జనకా! అమాత్యతిలకా!
మారుగేరు సుకుమారునిఁజంపఁగ॥ నీ॥

(1) కాముని లోకాభిరాముని సద్గుణ
ధాము యశస్సోముని దివికంపగనకటా॥ నీ॥

దుష్ట—(12)

ఔరక్రూర యెంత ఘోరకార్య మాచరించితీ, వౌర॥

(1) ధామమునను రామామణికి రాజసంబుతోడను
ప్రేమమీఱఁబెండ్లిఁజేసి ప్రేలెదవదియేమిరా॥ ఔ॥

(2) భీమరౌద్రమనుచు నాదు బెట్టునీవయెఱుఁగవా
కోమలికిని వానినిన్నుఁ గూర్చమంటినాఖలా॥ ఔ॥

దుష్ట—(13)

చీల్చెదగుండెల చెండెదకండల భండనరంగము నందున.
దుర్మతీ!—॥చీ॥

(1) అల్లుఁడవైతివంచునిన్ను నాదరభావమునఁ గనఁ
నరికెద-పొడిచెద-చీల్చెద-కాల్చెద వారుఁడద్దంబైనఁ
ఓఖలా!—॥ చీ॥

దుష్ట—(14)

హా హా హా హా కుమారా! మారాకార

(1) కోపమటరన్నాపై కోమలదేహ
పాపసంయుతమని బాసితివేధర॥ హా॥

(2) దుఃఖవార్ధిని ద్రోసిసీవటుపోవ
భాగ్యమనీకది భాసురవదనా॥ హా॥

1229

END OF TITLE